

నేడు కాకినాడలో ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం 6

30 గంటలు.. నరకయాతన!

- యాంత్రిక లోపంతో నిలిచిపోయిన రెండు బోట్లు
- సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు
- 30 గంటల తరువాత సురక్షితంగా ఒడ్డుకు.. 7



సముద్ర అలలతో.. తీరం అలజడి

అల్లవరం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సముద్రతీరం అల్లకల్లోలంగా మారింది. తీరం వెంబడి అలలు ఉవ్వెత్తిన ఎగసిపడుతున్నాయి. అల్లవరం మండలం ఓడలరేవు, కొమరగిరిపట్నం, ఎన్.రామేశ్వరం తీరప్రాంతంలో భారీ గాలులతో అలజడి పెరిగింది. ప్రతికూల వాతావరణంతో గాలలు వీచి అలలు పెరిగినందున సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని మెరైన్ సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి, తహశీల్దారు వీవీఎల్ నరసింహరావులు హెచ్చరించారు. విపత్తులలో సముద్ర జలాల్లో చేపల వేట నిషేధమని ఆయన తెలిపారు.



జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

పంట రాబడిలో 60 శాతం వరకు రుణం పొందేలా పరిమితులు నిర్ధారించాలి

- ఖరీఫ్‌లో ఎకరాకు రూ.49,820.. రబీలో రూ.56,262 రుణ పరిమితి
- జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశంలో కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, డిసెంబరు20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సాగులో ఉన్న వివిధ పంటల రాబడిలో 60 శాతం వరకు రుణాన్ని పొందేవిధంగా రుణ పరిమితులను నిర్ధారించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ 2025-26 సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించి రుణ పరిమితులను జిల్లా స్థాయిలో సాంకేతిక కమిటీ ప్రతిపాదించిందన్నారు. వ్యవసాయ, ఉద్యాన, కొబ్బరిలో అంతర పంటలైన అరటి, కూరగాయలు, పాడి, కోళ్ల పరిశ్రమ, మత్స్యసాగు కార్యకలాపాలు చేపట్టే రైతులకు ఉత్పాదక వ్యయం, నర్సరీ వర్కింగ్ క్యాపిటల్, రాబడులు ఆధారంగా బ్యాంకుల ద్వారా అందించే రుణ పరిమితులను ఆయా శాఖల జిల్లా అధికారులు కమిటీకి వివరించారు. ఉత్పాదక వ్యయంలో కనీసం 60 శాతం పంట రుణాలుగా అందించేందుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితులను కమిటీ నిర్ణయించిందన్నారు. ప్రధానంగా వరి పంటకు సంబంధించి ఎకరాకు ఖరీఫ్‌లో రూ.49,820, రబీలో రూ.56,262 రుణ పరిమితులుగా నిర్ణయించారు. అనుబంధ రంగాలకు సంబంధించి ఉత్పాదక వ్యయాలు, రాబడులను మరోసారి నిశితంగా పరిశీలించి రుణ పరిమితులను నిర్ధారిస్తూ రాష్ట్ర స్థాయి కమిటీకి సిఫార్సు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పశుసంవర్ధకశాఖ ద్వారా లబ్ధిదారులకు ఒక్కో పాడి గేదెకు రూ.లక్షా 20వేలు, పాడి ఆవులకు రూ.లక్ష వర్కింగ్ క్యాపిటల్‌గా నిర్ణయించారు. జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితుల ప్రతిపాదనలను క్రోడీకరించి రాష్ట్ర కమిటీ ఆమోదానికి పంపాలని అధికారులకు సూచించారు. మొక్కజొన్న రబీలో సాగుకు ఎకరాకు రూ.35,850, పప్పుదినుసులు సాగుకు ఎకరాకు రూ.22,700 రుణ పరిమితిని ప్రతిపాదించామన్నారు. పూల సాగుకు రుణ పరిమితులు నిర్ణయించడం జరిగిందని, మేజర్ క్రాప్ ఫిష్ ప్రొడక్షన్‌కు రూ.2.50 లక్షల వరకు రుణ పరిమితిగా తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. కొబ్బరి, అరటి సాగుకు మరోసారి అధ్యయనం చేసి రుణ పరిమితులను నిర్ధారించాలన్నారు. సమావేశంలో డీసీసీబీ కార్యనిర్వాహక అధికారి ఆర్వీ నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకట్రావు, మత్స్యశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి బీవీ రమణ, నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ స్వామినాయుడు, లీడ్‌బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ, ఎస్‌బీఐ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్.. చిత్రంలో జేసీ నిషాంతి

శాఖల పనితీరు మెరుగుపరిచేందుకు చర్యలు

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

అమలాపురం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ పనితీరు మెరుగుపరిచేందుకు ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న ఆయా శాఖల డయాగ్నోసిస్ లేబోరేటరీల పనితీరుపై ఆరా తీశారు. వాటికి అవసరమైన మరమ్మతులకు అంచనాలు రూపొందించాలని పంచాయతీరాజ్ ఎస్ఈని ఆదేశించారు. ల్యాబ్‌లలో ఎక్విప్‌మెంట్ మరమ్మతులు, అవసరమైన ఔషధాల కోసం అంచనాల ప్రణాళికలు రూపొందించి ఈనెల 26 నాటికి అందించాలన్నారు. జేసీ టి.నిషాంతి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకట్రావు, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ఆత్రేయపురం మండలం వద్దిపర్రు ఇసుక స్టాక్ పాయింట్‌లో లోడింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

యథేచ్ఛగా..

- ఉచిత ఇసుక సామాన్యుడికి అందని ద్రాక్ష
- అనధికార ఇసుక ర్యాంపుల్లో దర్జాగా దోపిడీ
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం





కట్టుంగలో అనధికార ఇసుక రీచ్‌కు బాట.. ర్యాంపులో తవ్వేసిన దృశ్యం

ఆత్రేయపురం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీ సామాన్యుడికి అందని ద్రాక్షగా మిగులుతోంది. గృహ నిర్మాణదారుడికి ఇసుక లభించని పరిస్థితి ఏర్పడుతోంది. ఆత్రేయపురం మండలంలోని వద్దిపర్రు, అంకంపాలెం, పులిదిండి, నార్కెడిమిల్లి, ఆత్రేయపురం గ్రామాల్లో ఇసుక ర్యాంపులకు టెండర్లను పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఒక వ్యక్తికి 140 టన్నుల ఇసుకను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. టన్ను ఇసుక రూ.110 చెల్లించి ఇసుక రీచ్‌లకు వెళితే రోజుల తరబడి వెయిటింగ్ లిస్టులో ఉండాల్సిన అగత్యం ఏర్పడుతోంది. ఇసుకను బుక్ చేసుకున్న వినియోగదారుడు ఇసుక రీచ్ వద్ద యూపీఐ స్కాన్ ద్వారా డబ్బులు చెల్లించి ఇసుక ఎగుమతి చేసుకోవాల్సి ఉంది. ఆయా రీచ్‌లలో రోజుకు 25 లారీలకు మించి ఎగుమతులు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కాని ప్రశ్న. ఇదేమిటని ప్రశ్నిస్తే సర్వర్ పనిచేయడం లేదంటూ సాకులు చెబుతున్నారు. మరోవైపు ఎటువంటి బిల్లులు లేకుండా దొడ్డిదారిన పదుల సంఖ్యలో ఇసుక లారీల ద్వారా తగ్గిపోతున్నా అధికార యంత్రాంగం కళ్లకు గంతలు కట్టుకుని వ్యవహరిస్తోందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు పత్తాలేకుండా పోవడంతో కాంట్రాక్టర్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతోంది. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలకు అందిస్తున్న ఉచిత ఇసుక ట్రాక్టర్ ద్వారా ఇంటికి చేరాలంటే రూ.1200 పైబడి ఖర్చవుతోందని నిర్మాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి చుట్టూ ఉన్న సామాన్యులు సైతం వేలాది రూపాయలు వెచ్చించి ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోంది.

అధికారుల నిర్లక్ష్యమూ కారణమే..

కొద్దిరోజుల కిందట కట్టుంగ ఇసుక రీచ్ నుంచి వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా యథేచ్ఛగా సాగిపోయింది. వశిష్ఠ గోదావరి పాయలో ఎటువంటి అనుమతులు లేకుండా అనధికార ఇసుక ర్యాంపునకు బాటలు వేసి రాత్రి వేళల్లో ఎక్స్‌కవేటర్ల సాయంతో వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి అక్రమార్కులు లక్షలాది రూపాయలు జేబులు నింపుకున్నారు. ట్రాక్టర్ల ద్వారా ర్యాంపుల నుంచి ఇసుకను ఖాళీ ప్రదేశంలో గుట్టలుగా వేసి అక్కడ నుంచి లారీల ద్వారా ఎగుమతి చేశారు. లారీ ఒక్కింటికి రూ.12 వేల నుంచి రూ.13 వేలకు అమ్మకాలు సాగించి సొమ్ము చేసుకుంటున్నారు. కొద్దిరోజుల కిందట భారీఎత్తున ఇసుక తరలిపోయినా స్థానిక సిబ్బంది నోరుమెదపకపోవడం వెనుక సర్వత్రా ఆరోపణలు వ్యక్తమయ్యాయి. గ్రామంలో ఎక్కడ చూసినా ఇసుక గుట్టలు దర్శనమిస్తున్నాయి. విక్రయాలూ జోరుగా సాగుతున్నాయి. ఈ నిల్వలను సీజ్ చేసి ఇసుకను తరలించుకుపోయిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



లారీల వద్ద ఎస్ఐ రవికుమార్, వీఆర్వో బుజ్జిబాబు

అక్రమంగా మట్టి తరలిస్తున్న 3 లారీలు సీజ్

'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్

కపిలేశ్వరపురం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): కపిలేశ్వరపురం మండలంలోని లంక గ్రామాలైన కేదార్లంక, వీధివారిలంక గ్రామాల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్న వైనంపై గురువారం 'తవ్వేస్తున్నారు..' శీర్షికన ప్రచురించిన ఆంధ్రజ్యోతి కథనంపై అధికారులు స్పందించారు. దీనిపై మండపేట రూరల్ సీఐ దొరరాజు ఆదేశాల మేరకు అంగర ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ సిబ్బందితో నిఘా ఉంచారు. కేదార్లంక, వీధివారి లంక పరిధిలోని మందపల్లి పొలిమేరలో అనుమతుల్లేకుండా అక్రమంగా మట్టిని తవ్వి లారీల్లో తరలించడాన్ని గుర్తించారు. కేదార్లంక ప్రాంతంలో అనుమతులు లేకుండా మట్టితో వెళుతున్న లారీలను పట్టుకుని శుక్రవారం ఉదయం అంగర పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ అక్రమంగా మట్టి తరలిస్తున్న 3 లారీలను వీఆర్వో బుజ్జిబాబు, అంగర పోలీస్ సిబ్బంది పట్టుకుని స్టేషన్‌కు తరలించి మైనింగ్ అధికారులకు స్వాధీనం చేసినట్టు తెలిపారు. వీటిలో ఒక లారీపై ఆన్‌గవర్నమెంట్ డ్యూటీ, పంచాయతీరాజ్ వర్క్స్ స్టిక్కరుతో మట్టిని తరలిస్తుండడం గమనార్హం.



గొల్లపాలెంలో చెరువులకు గండ్లు కొడుతున్న దృశ్యం

గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు చెరువుల తొలగింపు

మలికిపురం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు మలికిపురం మండలం గొల్లపాలెం, తూర్పుపాలెంలలో ఆరు చెరువులకు గండ్లు కొట్టినట్టు ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు. మొత్తం 19 చెరువులకు గండ్లు కొట్టాల్సి ఉండగా శుక్రవారం తూర్పుపాలెం, గొల్లపాలెంలలో ఆరు చెరువులకు గండ్లు కొట్టారు. ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఏర్పడకుండా రాజోలు సీఐ టి.నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో మలికిపురం, రాజోలు ఎస్ఐలు మరో 30 మంది పోలీసు బందోబస్తుతో రెవెన్యూ, మత్స్యశాఖ, పోలీసు అధికారుల ఆధ్వర్యంలో తొలగింపు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ విష్ణువర్ధన్, మలికిపురం ఎస్ఐ పి.సురేష్ పాల్గొన్నారు. ఎన్జీటీ ఉత్తర్వుల మేరకు చెరువులను తొలగిస్తున్నట్టు తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.



జిల్లా నీటి యాజమాన్య సంస్థ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

రామేశ్వరం మొగ ముంపు నివారణకు పులికాట్ సరస్సులా డ్రెడ్జింగ్ : కలెక్టర్

అమలాపురం, డిసెంబరు20(ఆంధ్రజ్యోతి): కూనవరం నుంచి రామేశ్వరం మొగ వరకు ముంపు సమస్య నివారణకు తిరుపతి జిల్లా పులికాట్ సరస్సు మాదిరిగా పూడికతీత, డ్రెడ్జింగ్ పనుల నిర్వహణకు నివేదిక రప్పించి పనులు చేపట్టాలని జలవనరులశాఖ ఇంజనీర్లను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. జిల్లాలోని పంటకాల్వలు, డ్రెయినేజీల్లో గుర్రపుడెక్క, పూడికతీత పనులు, కాల్వగట్లను మట్టితో బలోపేతం చేసే పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపట్టేందుకు పనుల జాబితాను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో రూపొందించాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జలవనరులశాఖ, డ్రైనేజీ విభాగం ఇంజనీర్లు, డ్వామా పథక సంచాలకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుకు బలహీనంగా ఉన్న పంటకాల్వల ఏటిగట్లు, డ్రైనేజీ గట్ల స్థితిగతులను పరిశీలించి కార్యాచరణను రూపొందించాలన్నారు. ఇప్పటికీ నోటిఫికేషన్ చేయని డ్రైనేజీలను నోటిపై చేసేందుకు విధి విధానాలను సమీకరించి చర్యలు చేపట్టాలని జేసీ టి.నిషాంతికి సూచించారు. గోదావరి ఏటిగట్టు, పంటకాల్వలు వంటి వాటిని జియో టెక్స్‌టైల్స్ విధానం ఆచరించడం ద్వారా పచ్చిక లేయర్లతో బలోపేతం చేసేందుకు గత సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని సూచించారు. కాల్వలు మూసివేసే సమయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఇప్పటినుంచే అంచనాల రూపకల్పన చేసి నిధులు మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. నీటితీరువా పనులు వసూళ్ల ఆధారంగానే అభివృద్ధి పనులకు నిధులు సమకూరతాయన్నారు. చిన్నపాటి పంట బోదెల్లో పూడికతీత పనులు ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులే నరేగా అనుసంధానంతో చేపట్టడం జరుగుతుందన్నారు. సమావేశంలో డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, గోదావరి హెడ్‌వర్క్స్ కె.కాశివిశ్వేశ్వరరావు, డ్రైనేజీ విభాగం ఈఈ ఎంవీవీ కిశోర్, జలవనరులశాఖ ఈఈ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జేడీ నాగమణి

సహిత విద్యను సమర్థవంతంగా అమలుచేయాలి : ఆర్జేడీ

ముమ్మిడివరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విభిన్న ప్రతిభావంతులకు భవిత కేంద్రాల ద్వారా అందించే సహిత విద్యను సమర్థవంతంగా అమలుచేయాలని పాఠశాలల విద్యాశాఖ ఆర్జేడీ జి.నాగమణి పేర్కొన్నారు. ముమ్మిడివరంలోని ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. డీఈవో షేక్ సలీంబాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్జేడీ నాగమణి మాట్లాడుతూ సహిత విద్యను అమలు చేసేందుకు ఉన్నత పాఠశాలల్లో నియమించిన స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు జాబ్‌చార్టు ప్రకారం విధులు నిర్వహించేలా పర్యవేక్షించాలన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సహిత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించే విధంగా కృషి చేయాలని ఎంఈవోలకు ఆమె సూచించారు. డీఈవో సలీంబాషా మాట్లాడుతూ జిల్లాలోని 22 భవిత కేంద్రాల ద్వారా ఐఈఆర్పీలు దివ్యాంగ విద్యార్థులకు సేవలు సమర్థవంతంగా అందించే విధంగా ఎంఈవోలు పర్యవేక్షించాలన్నారు. మండలాల పరిధిలో దివ్యాంగ చిన్నారులను గుర్తించి వారిని పాఠశాలల నమోదుకు ఎంఈవోలు కీలక పాత్ర పోషించాలన్నారు. సహిత విద్య రాష్ట్ర కన్సల్టెంట్ వైనరసింహ మాట్లాడుతూ సహిత విద్య కార్యక్రమాల అమలు తీరును వివరించారు. జాతీయస్థాయిలో సహిత విద్యకు లభించిన గుర్తింపు ద్వారా రాష్ట్రపతి చేతులమీదుగా ఎస్‌పీడీ శ్రీనివాసరావు అవార్డును తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ సహిత విద్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.

పది పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలి..

రానున్న విద్యా సంవత్సరం మార్చి 17 నుంచి ప్రారంభమయ్యే పది పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సంసిద్ధం చేయాలని పాఠశాలల విద్యాశాఖ ఆర్జేడీ నాగమణి పిలుపునిచ్చారు. ఎయిమ్స్ కళాశాల సమావేశ మందిరంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, ఎంఈవోలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈసారి పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలన్నారు. సమావేశంలో డీవైఈవో జి.సూర్యప్రకాశరావు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, డి.రమేష్‌బాబు, డాక్టర్ ఎంఏకే భీమారావు, ఎంవీవీ సత్యనారాయణ, ఏఎస్‌వో కొమ్ముల నారాయణరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

బొమ్మలతో పాఠం
ఆయన ప్రత్యేకత



బొమ్మలతో చేస్తున్న విద్యాబోధనను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థులు

బొమ్మలతో ఆయన పాఠం చెప్పారంటే మదిలో పదిలమవుతుంది. విద్యార్థులకు సూటిగా, సులువుగా అర్థమయ్యే రీతిలో చేసే విద్యాబోధన వారిని ఆకట్టుకుంటోంది. పప్పెట్స్‌ను తయారు చేసి బోధనలో వినియోగిస్తూ.. అంతరించిపోతున్న తోలుబొమ్మలను తన బోధనలో మిళితం చేస్తున్నారు. వినూత్నంగా పాఠ్యాంశాలను బోధిస్తున్న ఆ మాస్టారి ప్రతిభను ప్రభుత్వం గుర్తించి మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించేందుకు ఎంపిక చేసింది. పలు అవార్డులు అందుకున్న ఈ మాస్టారి బోధనా విధానంపై ప్రత్యేక కథనం..

- బోధనలో ఆ మాస్టారి స్టైలే వేరు
- వినూత్న రీతిలో గుర్తుండిపోయేలా పాఠాలు చెప్పడంలో ఆయన దిట్ట
- విద్యార్థులకు సులువుగా, సూటిగా అర్థమయ్యేలా క్లాసులు
- అంతరించిపోతున్న తోలుబొమ్మలతో పాఠ్యాంశాల బోధన
- ఆ మాస్టారు బోధించే తీరు అన్ని పాఠశాలలకు సీడీ రూపంలో..
- చైనాకు చెందిన కార్వింగ్ లీఫ్ ఆర్ట్‌లోను ఆయనకు ప్రవేశం

ఆంధ్రజ్యోతి, పిఠాపురం/గొల్లప్రోలు రూరల్

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చెందుర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పిల్లి గోవిందరాజులు విద్యార్థులకు విద్యాబోధనలో వినూత్న పద్ధతులు అవలంబిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. పప్పెట్స్(బొమ్మలు) తయారీతోపాటు వాటిని వినియోగించి విద్యార్థులకు విద్యాబోధన చేయడమే గాక ఇందులో ఉభయ తెలుగు రాష్ట్రాలు, పాండిచ్చేరి రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

అడుగు పడిందిలా..

విభిన్నమైన విద్యాబోధనల గురించి అవగాహన పెంచుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధిస్తున్న తరుణంలో 2004లో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌కు సీసీఆర్టీ(సెంట్రల్ కల్చరల్ రిసోర్స్ ట్రెయినింగ్) శిక్షణకు వెళ్లారు. ఆ శిక్షణతో పప్పెట్స్(బొమ్మలు) తయారీపై ఆసక్తి కలిగింది. కాగితాలను ఉపయోగించి రకరకాల పప్పెట్స్ మోడళ్లు తయారు చేశారు. కాగితాలను కట్ చేసి బొమ్మలు తయారు చేసే కిరిగామి, కాగితాలను మడత పెట్టి అందమైన బొమ్మలు తయారు చేసే ఒరిగామి పద్ధతుల్లో పలు రకాల మోడళ్లు రూపొందించారు. పపెట్స్, ఫింగర్ పప్పెట్స్, స్ట్రింగ్ పప్పెట్స్, షాడో పప్పెట్స్, రాడ్ మౌత్ పప్పెట్స్ తయారు చేసి విద్యార్థులకు విద్యాబోధనతోపాటు వారి తల్లిదండ్రులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. కరోనా సమయంలో దూరదర్శన్ ద్వారా పాఠ్యాంశాలు బోధించే సమయంలో పప్పెట్రీ మోడళ్లు ఎలా వినియోగించుకోవాలో వివరించారు.

తోలుబొమ్మలాటను వినియోగించి..

రాష్ట్రంలో ఒకప్పుడు ప్రాచుర్యం పొంది నేడు అంతరించిపోతున్న తోలుబొమ్మలాటను విద్యాబోధనలో వినియోగించుకోవచ్చునని ప్రయోగపూర్వకంగా నిరూపించారు గోవిందరాజులు. విద్యాశాఖ రాష్ట్ర అధికారులు ముందు తోలుబొమ్మలాటతో బోధన ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. దీనిపై, పప్పెట్రీ బోధనపై అధికారులు డాక్యుమెంటరీ ఫిల్మ్ తీసి సీడీలను రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు పంపారు. విద్యాబోధనలో తోలుబొమ్మల పాత్రపై ఈయన సమర్పించిన పత్రం అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమైంది.



తయారు చేసిన పప్పెట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్

ఆయన క్లాసంటే ఆసక్తి

గోవిందరాజులు ఎక్కడ పనిచేసినా ఆయన తరగతులపట్ల విద్యార్థుల్లో ఆసక్తి ఉంటుంది. పప్పెట్స్‌తో ఆయన చేసే విద్యాబోధన సులభంగా అర్థం కావడమే ఇందుకు ప్రధాన కారణం. కాగితాలను ఉపయోగించి విద్యార్థులతో రకరకాల బొమ్మలు తయారు చేయించడం, వారి మధ్య పోటీలు నిర్వహించడంతో వారిలో చదువుపై మరింత ఆసక్తి పెంచుతోంది. సైన్స్ వర్కింగ్ మోడళ్లు, నాటకీకరణ రూపంలో పాఠాలు చెబుతుండడంతో సులువుగా అర్థమవుతోందని ఆయన పాఠ్యాంశాలు బోధించే విద్యార్థులు చెబుతున్నారు. ఆర్ట్స్ క్రాఫ్ట్, నాటకాల ప్రదర్శనలోను విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

అవార్డుల పంట

బొమ్మలతో రకరకాల వినూత్న పద్ధతుల్లో బోధన సాగిస్తున్న పిల్లి గోవిందరాజులకు పలు అవార్డులు లభించాయి. 2018లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికై సీఎం చంద్రబాబునుంచి అవార్డు అందుకున్నారు. సదరన్ ఇండియా సైన్స్‌ఫేర్‌లో-2017 అవార్డుతో పాటు రాష్ట్రస్థాయిలో 2015లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎక్సలెన్స్ అవార్డు, 2016లో సద్గురు అవార్డు, 2018లో విద్యాశ్రీ అవార్డు, 2014లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2012లో గురుబ్రహ్మ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, ఆచార్య దేవోభవ అవార్డు సహా పలు పురస్కారాలు లభించాయి. వివిధ సంస్థల నుంచి జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నారు.



ఆర్ట్ లీఫ్ కార్వింగ్ ద్వారా గాంధీజీ, యోగాసనాలు, అంబేడ్కర్ చిత్రాలు రూపొందించిన మాస్టారు



కార్వింగ్ కళలో ప్రావీణ్యత

చైనాలో ప్రసిద్ధిగాంచిన కార్వింగ్ కళల్లో గోవిందరాజులు ప్రావీణ్యత పొందారు. ఆకులను అనుకూలమైన రీతిలో కట్‌చేసే లీఫ్ కార్వింగ్‌తో పాటు సోప్ కార్వింగ్, విజిటబుల్స్, ఫ్రూట్స్ కార్వింగ్ ద్వారా ప్రముఖుల చిత్రాలు, పండుగలు, ప్రత్యేక దినోత్సవాలను వివరించే రీతిలో ఆకృతులు చెక్కడం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

క్రిస్మస్ వెలుగులు

- సర్వాంగసుందరంగా ప్రార్థనా మందిరాలు
- విద్యుత్ దీపకాంతులతో ఆకట్టుకుంటున్న చర్చిలు

(ఆంధ్రజ్యోతి, రాజమహేంద్రవరం సిటీ)

రాజమహేంద్రవరం నగరంలో క్రైస్తవ ప్రార్థనా మందిరాల వద్ద క్రిస్మస్ వెలుగులు ఆకట్టుకుంటున్నాయి. రంగురంగుల విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా ఆకర్షిస్తున్నాయి. రాజమహేంద్రవరంలో ఆల్‌కట్‌గార్డెన్స్‌లోని గ్లోరియాడెన్ లూథరన్ చర్చ్, సుబ్రహ్మణ్య మైదానంలోని హోలీట్రినిటీ చర్చ్, టీటీడీ కళ్యాణ మండపం రోడ్డులోని బెటర్స్ లూథరన్ చర్చ్, జాంపేట సెయింట్ పాల్స్ చర్చ్, లూథర్‌గిరి చర్చ్‌ల్లో ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశారు.



రాజమహేంద్రవరంలో స్టార్‌ల ఆకారంలో ప్రత్యేక విద్యుత్ వెలుగులతో ఆకట్టుకుంటున్న చర్చి



రాజమహేంద్రవరం హోలీట్రినిటీ చర్చి వద్ద ఆకట్టుకుంటున్న క్రిస్మస్ ట్రీలు విద్యుత్ కాంతులు



రాజమహేంద్రవరం సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి వద్ద ప్రత్యేక ఆకర్షణగా లైటింగ్

కబళిస్తున్న సంద్రం

- కొత్తపల్లి మండలం ఉప్పాడలో కోతకు గురవుతున్న తీరం
- కెరటాల ధాటికి కూలిన అంగన్‌వాడీ భవనం
- తీరప్రాంత గ్రామాల్లో ధ్వంసమవుతున్న మత్స్యకారుల ఇళ్లు



కొత్తపల్లి మండలం ఉప్పాడ సూరాడపేటవద్ద సముద్ర తీరంలో అలల ధాటికి కూలిన ఇళ్లు





కొత్తపల్లి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ, కోనపాపపేట గ్రామాలను సముద్రం కబళిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం ఉప్పాడ తీరప్రాంత గ్రామాలపై అధికంగా చూపి స్తోంది. సముద్రంలో రాకాసి అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి.

అలల ఉధృతి కారణంగా తీరప్రాంత గ్రామాల్లో ఉదయం కనిపించిన ఇళ్లు సాయంత్రానికి, సాయంత్రం కనిపించినవి ఉదయానికి కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. గురువారం రాత్రి నుంచి ఈదురుగాలులతో సముద్రం ఉప్పొంగుతోంది. కెరటాల అలజడితో మత్స్యకారుల ఇంటి పునాదులు కోతకు గురై ఉదయానికి సముద్రం గర్భంలో కలిసిపోతున్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నంలోపు సముద్రంలో ఏర్పడే పోటు, పాట్లకు 30మంది మత్స్యకారులకు చెందిన ఇళ్లు సముద్రంలో కలిసిపోయాయి. చేతికి అందిన సామాన్లతో బాధిత మత్స్యకారులు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు. ఎన్నోఏళ్ల నుంచి తుఫాన్, అల్పపీడనాలు ఏర్పడడం, ఒడ్డునఉన్న గుడిసెలు కెరటాల ధాటికి సముద్రంలో కలిసిపోవడం జరుగుతూనే ఉంది. ప్రస్తుతం ఏర్పడే తుఫాన్‌లకు ఏ సమయంలో ఎలా ఉంటుందో తెలియకపోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నామని మత్స్యకారులు వాపోతున్నారు. నవంబరు, డిసెంబరు నెలల్లో వరుసగా అల్పపీడనాలతో వేట చేసేందుకు వీలులేక ఉపాధికి ఆటంకం ఏర్పడిందని, ప్రభుత్వం ఎటువంటి సాయం అందించలేదని వారు ఆరోపిస్తున్నారు. తక్షణసాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు కాకినాడలో...
ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

- జడ్పీటీసీలకు కాస్త ఊరట
- పదకొండు నెలల గౌరవ వేతనం మంజూరు
- 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల



కాకినాడ సిటీ, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విధులు లేవు.. నిధులు లేవు.. గౌరవ వేతనాల ఊసే లేదు.. అని ఆవేదన చెందుతున్న జడ్పీటీసీలకు కాస్త ఊరట లభించింది. శనివారం కాకినాడలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం, 1 నుంచి 7 వరకు స్థాయీ సంఘాల సమావేశాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా గత స్థాయీ సంఘ సమావేశాలను ఎటువంటి చర్చ లేకుండానే ముగించారు. ఈ దఫా సమావేశాలు వాడి వేడిగా జరిగే అవకాశాలున్నాయి. గత జడ్పీ సమావేశంలో గౌరవ వేతనాల కోసం గళం విప్పిన జడ్పీటీసీల ఆశలు చిగురించాయి. పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత సభ్యులకు బకాయిపడిన 16 నెలలకు గాను 11 నెలల వేతనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో జడ్పీ యంత్రాంగం నిధుల మంజూరు కోసం సీఎస్ఎంఎఫ్‌కు బిల్లు పెట్టింది. 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు విడుదల చేయడంతో మండలాల్లో పనుల్లో కదలిక వచ్చింది.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 61 జడ్పీటీసీ స్థానాలకు 59 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఈ ఎన్నికలకు టీడీపీ దూరంగా ఉంది. దీంతో జడ్పీ పాలకవర్గం ఏకపక్షంగా ముందుకు సాగింది. వైసీపీ ప్రభుత్వంలో జడ్పీటీసీల వాణి వినిపించే అవకాశం లేకుండా పోయింది. కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పాడేరు జిల్లాల పరిధిలో ఉమ్మడి జడ్పీ ఉంది. ఎంతో ప్రయాసపడి 100 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి సమావేశాలకు వచ్చే సభ్యులకు నిరాశే మిగిలేది. నాలుగు జిల్లాల నుంచి పూర్తిస్థాయిలో అధికారులు రాని పక్షంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలకు వివరణ లభించేది కాదు.

ఆరు నెలల క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జడ్పీ సమావేశాల్లో సమగ్ర సమాచారం లభిస్తోంది. ఆయా జిల్లాల అధికారులు కచ్చితంగా వచ్చేలా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించడంతో సమావేశాలు సజావుగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన జడ్పీ సమావేశంలో గౌరవ వేతన బకాయిల కోసం జడ్పీటీసీలు మూకుమ్మడి నిరసనకు దిగారు. సమావేశాన్ని బహిష్కరిస్తామని హెచ్చరించారు. దీంతో కలెక్టర్ జోక్యం చేసుకుని ప్రభుత్వానికి లేఖ పంపుతామని, తదుపరి సమావేశానికి వేతన బకాయిలు మంజూరు చేసేలా సంప్రదింపులు జరుపుతామని స్పష్టం చేశారు. ఈ మేరకు జరిపిన సంప్రదింపుల మేరకు వేతన బకాయిలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో ఒక్కో జడ్పీటీసీ సభ్యుడికి నెలకు రూ.6వేల గౌరవవేతనం చొప్పున 11నెలలకు రూ.66 వేలు అందనుంది. 59 మంది సభ్యుల్లో జడ్పీ చైర్మన్‌ను మినహాయిస్తే 58 మంది సభ్యులకు రూ.38.28 లక్షల వేతన బకాయిలు విడుదల కానున్నాయి.

అధికారులు విధిగా హాజరు కావాలి: సీఈవో

శనివారం ఉదయం 10.30 గంటలకు కాకినాడలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం, 1 నుంచి 7 స్థాయీ సంఘాల సమావేశాలకు సంబంధిత శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని జడ్పీ సీఈవో వీవీఎస్ లక్ష్మణరావు కోరారు. పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనలకు లోబడి ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జడ్పీ సర్వసభ్య సమావేశానికి జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, స్థాయీ సంఘాల సమావేశాలకు ఆయా సంఘాల చైర్మన్లు అధ్యక్షత వహిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీలు, స్థాయి సంఘాల సభ్యులు హాజరవుతారని చెప్పారు.

కౌన్సిలింగ్‌లో 36 మందికి ఉద్యోగోన్నతి



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డీఈవో రమేష్

కాకినాడ రూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ మున్సిపల్, కార్పొరేషన్ పరిధిలోని గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల ఉద్యోగోన్నతుల ప్రక్రియను శుక్రవారం కౌన్సిలింగ్ పద్ధతిలో కాకినాడ జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో డీఈవో పి.రమేష్ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి వెబ్‌సైట్‌లో పొందుపరిచిన సీనియారిటీ లిస్టులో వున్న ఉపాధ్యాయులు 1:3 నిష్పత్తిలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, సర్వీసు పుస్తకంతో కౌన్సిలింగ్‌కు వచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల నుంచి 72 మంది, మున్సిపల్ పాఠశాలల నుంచి 36 మంది హాజరయ్యారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలకు సంబంధించి 24 మందికి, మున్సిపాల్టీ పాఠశాలలకు సంబంధించి 12 మందికి ఉద్యోగోన్నతి కల్పించినట్టు డీఈవో చెప్పారు.

నన్నయ విశ్వవిద్యాలయంలో
పిల్లల మనస్తత్వ శాస్త్రం కోర్సు

దివాన్‌చెరువు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మనస్తత్వశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైల్డ్ అండ్ అడాలసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ పీజీ డిప్లొమా కోర్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య వైశ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. మనస్తత్వశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇప్పటివరకు రెండు బ్యాచ్‌లు ఈ కోర్సును పూర్తిచేశాయని, ప్రస్తుతం మూడో బ్యాచ్ అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామన్నారు. ఏడాది కాల పరిమితితో 40 సీట్లతో ఈ కోర్సు నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు పీజీ డిప్లొమా కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల వారు జనవరి 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, 22న కౌన్సిలింగ్ జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 92462 87989 నెంబరును సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ పి.విజయనిర్మల, డీన్ కేవీ స్వామి, కోర్స్ కో-ఆర్డినేటర్ నక్కిన నారాయణ, అధ్యాపకులు రాజశేఖర్, సీహెచ్ భవానీ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప కులపతి శ్రీనివాసరావు

కాకినాడ-వేమగిరి-జొన్నాడ రోడ్లకు
రూ.4.30 కోట్లతో డీపీఆర్ ఆమోదం

కలెక్టరేట్ (కాకినాడ), డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ-వేమగిరి కెనాల్ రోడ్డు, కాకినాడ-జొన్నాడ రోడ్ల నిర్మాణానికి సంబంధించి డిటైల్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) రూపకల్పనకు రూ.4.30 కోట్లతో పరిపాలనా ఆమోదం లభించింది. నాలుగు వరుసల రోడ్ల నిర్మాణానికి భూమి సేకరణ, ఇతర పనుల నిర్వాహణకు ఈ నిధులను వినియోగిస్తారు. సుమారు 118 కిలో మీటర్ల వరకు నాలుగు వరుసలుగా నిర్మించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధమవుతోంది. కాకినాడ నుంచి వేమగిరి వరకు నిర్మించే రోడ్లు జాతీయ రహదారి 16లో కలుస్తాయి. కాకినాడ, రామచంద్రపురం, మండపేట మీదుగా జొన్నాడ వద్ద జాతీయ రహదారి 16లో కలుపుతారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న ఈ రోడ్లను నిర్మించడం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయని కాకినాడ ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ జి.కంతు తెలిపారు.

అన్నవరం దేవస్థానం పీఆర్వోగా కృష్ణారావు

అన్నవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానం పీఆర్వోగా డీవీఎస్ కృష్ణారావును నియమిస్తూ ఈవో సుబ్బారావు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు పీఆర్వోగా ఉన్న కొండలరావుకు ఆలయం, కేశఖండనశాల విభాగాలు కేటాయించారు. ఆయనతో పాటు మరో ముగ్గురు ఉద్యోగులను అంతర్గతంగా బదిలీ చేశారు.

30 గంటలు..నరకయాతన!

- యాంత్రిక లోపంతో నిలిచిపోయిన బోట్లు
- చేపల వేటకు వెళ్లి సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు
- అల్లవరం మండలం ఓడలరేవుకు సురక్షితంగా చేర్చిన అధికారులు



అల్లవరం మండలం ఓడలరేవు జెట్టికి చేరిన మత్స్యకారులతో మెరైన్ సీఐ మూర్తి, ఎస్ఐ విలియమ్స్

అల్లవరం/కాట్రేనికోన డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): 4 రోజుల క్రితం బోటుపై సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లు చెడిపోయి 30 గంటలు నడిసంద్రంలో తిండిలేక నరకయాతన పడ్డారు. వారిని అధికారులు శుక్రవారం సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు. వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా కాకినాడ సూర్యనగర్‌కు చెందిన ఒక బోటులో ఏడుగులు మత్స్యకారులు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరానికి చెందిన మరొక బోటులో ఏడుగులు మత్స్యకారులు ఈనెల 16వ తేదీ తెల్లవారుజామున సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. 19వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కొత్తపాలెం వద్ద భైరవపాలెనికి 7.6 నాటికల్ మైళ్ల దూరంలో యాంత్రిక లోపం వల్ల రెండు మత్స్యకార బోట్లు సముద్రంలో చిక్కుకుపోయాయి. 30 గంటల పాటు సాయం అందక ఉండిపోయారు. అయితే శుక్రవారం కాకినాడకు చెందిన మత్స్యకారులకు సాయం అందడంతో వారి బోటులో కాకినాడ వెళ్లిపోయారు. అల్లవరానికి చెందిన ఏడుగురు మత్స్యకారులు నడిసంద్రంలో ఉండిపోయారు. కాకినాడ మెరైన్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని ఓడలరేవు మెరైన్ సీఐకు ఫోన్ చేశారు. ఈ నేపథ్యంలో విశాఖ మెరైన్ ఎస్పీ రవివర్మ ఆదేశాలతో ఓడలరేవు మెరైన్ సీఐ ఎంవీవీఎస్ఎన్.మూర్తి, ఎస్ఐ జి.విలియమ్స్ స్పందించి శుక్రవారం కొమరగిరిపట్నానికి చెందిన కొపనాతి భవానీ శంకర్ పెద్దబోటును సంఘటనా స్థలానికి పంపించారు. అయితే మత్స్య కారులను రక్షించే సమయంలో చు క్కాని గరికెన బుజ్జి సముద్రంలో ప్రమాదవశాత్తు జారీ పడిపోగా తాడు సాయంతో సహచర మత్స్యకారులు రక్షించారు. బోటు డ్రైవర్ గుర్రాల రాము కాలికి గాయమైంది. చేపల వేటకు వెళ్లి తిరిగి వస్తుండగా బోటు ఇంజన్ చెడిపోయిందని, ఆ బోటులో 30 గంటలు నరక యాతన పడ్డామని గుర్రాల రాము, చొల్లంగి అప్పారావు, చొక్కా శివాజీ, దాసరి దుర్గ, గరికెన బుజ్జి, వంక సత్తిబాబు, గోసల మణికంఠలు అధికారులకు తెలిపారు. తినడానికి తిండిలేక ఉన్న కొద్దిపాటి అన్నం తిని గడిపామన్నారు. శుక్రవారం సాయంత్రం భవానీ శంకర్ బోటులో అల్లవరం మండలం ఓడలరేవు జెట్టికి చేరుకున్నామని, మెరైన్ అధికారుల చొరవతో తాము సురక్షితంగా బయటపడ్డామన్నారు. ఒడ్డుకు చేరినవారిని మెరైన్ సీఐ మూర్తి, ఎస్ఐ జి.విలియమ్స్, మత్స్యశాఖ అసిస్టెంట్ అనిత సురక్షిత ప్రాంతానికి తరలించారు. గతంలో సముద్రంలో బోట్లు తిరగబడి చెడిపోయిన సంఘటనలో పలువురిని రక్షించి ఒడ్డుకు చేర్చానని భవానీ శంకర్ తెలిపాడు.



మత్స్యకారులను ఒడ్డుకు చేర్చిన భవాని శంకర్

పెరుగు ప్యాకెట్ కోసం వెళ్లి వస్తుండగా..

హైవేపై రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరి మృతి

మరొకరి పరిస్థితి విషమం



సంఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్న వాహనాలు

తొండంగి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి సెంటర్‌లో జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెండపూడికి చెందిన గెల్లి శ్రీనివాసరావు (52) గ్రామంలో పని ముగించుకుని తాను నివాసం ఉండే తారకరామా కాలనీ వైపు ఎక్సెల్ బండిపై హైవే దాటుతున్నాడు. అదే సమయంలో ఎస్.అన్నవరం గ్రామానికి చెందిన వెన్నెల వీరబాబు(30) స్కూటీపై కత్తిపూడి వైపు నుంచి వస్తుండగా 2 వాహనాలు బలంగా ఢీకొన్నాయి. దీంతో రహదారిపై చెల్లాచెదురుగా పడిపోయాయి. జరిగిన ప్రమాదంలో శ్రీనివాసరావు తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావమైంది. వీరబాబుకు కూడా తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో వారిని తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాసరావు అక్కడ మృతిచెందగా వీరబాబు చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. శ్రీనివాసరావుకు భార్య రత్నం, కుమార్తె, కుమారుడు ఉన్నారు. తారక రామా కాలనీలో హైవేను ఆనుకుని కాకా హోటల్ నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. పెరుగు ప్యాకెట్ కోసం వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదంలో మృత్యువాత పడడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. క్షణాల్లో విగత జీవిగా మారిన తండ్రిని చూసి బిడ్డలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే హైవే సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. తొండంగి ఎస్ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన శ్రీనివాస రావు(ఫైల్)

వినూత్న ఆలోచనలతో సత్ఫలితాలు

కేఐటీ పరిశోధనా అభివృద్ధి ఆవిష్కరణల డైరెక్టర్ జనరల్



సదస్సులో అతిథులకు వరి కంకులతో స్వాగతం పలికిన జీజీయూ యాజమాన్యం

రాజానగరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వినూత్న ఆలోచనలతో ముందడుగు వేస్తే మంచి ఫలితాలను పొందవచ్చని భువనేశ్వర్‌లోని కేఐటీ పరిశోధనా అభివృద్ధి ఆవిష్కరణల డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ సూఆర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం(జీజీయూ)లో స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో వ్యవసాయ ఆవిష్కరణ సదస్సును చాన్సలర్ కేవీవీ.సత్యనారాయణరాజు శుక్రవారం ప్రారంభించారు. మృత్యుంజయ మాట్లాడుతూ ఆవిష్కరణలకు ఇన్నోవేషన్లకు నిధులు ప్రధానం కాదని, భిన్నంగా ఆలోచించడం ముఖ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన ఆవిష్కరణలకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. వ్యవసాయ విభాగంలో బీఎస్సీ పూర్తిచేసిన వారికి స్టార్టప్‌లకు ఎన్నో అవకాశాలున్నాయని ఆ దిశగా పయనించాలని సూచించారు. మరో ముఖ్యఅతిథి రాజ రాంనగర్‌లోని ఆర్ఐటీ డైరెక్టర్ పివి కడోలి మాట్లాడుతూ సాంకేతిక పరిశోధనలో పరస్పరం విజ్ఞాన మార్పిడి కార్యక్రమాలను జీజీయూతో కలిసి నిర్వహిస్తామన్నారు. సదస్సులో జీజీయూ ప్రోచాన్సలర్ కె.శశికిరణ్‌వర్మ, కేకేహెర్బల్ సంస్థల మేనేజర్ కేర్ కదం, సీటీఆర్ఐ డైరెక్టర్ ఎం.శేషు మాధవ్, వీసీ యు.చంద్రశేఖర్, వీఐటీ ఏపీ డైరెక్టర్ అమిత్‌చవాన్, ఏఐసీటీఈ ఐపీ అండ్ టీటీ ఏపీ హెడ్ ఐఎస్ భీమలింగేశ్వర రెడ్డి, రాష్ట్ర ఉన్నత మండలి అకాడమిక్ అధికారి శ్రీరంగంమ్యాధ్యూ ఉన్నారు.

'ప్రత్యేక జాబ్‌చార్ట్ ప్రకటించాలి'

సర్పవరం జంక్షన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ విస్తరణ అధికారులకు ప్రత్యేక జాబ్‌చార్ట్ ప్రకటించాలని, రైతు సేవా కేంద్రాల్లో నియమించరాదని సంఘం రాష్ట్ర అధ్య క్షుడు డి.వేణుమాధవరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కాకినాడ ఆత్మ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏఈవోల సంఘం అధ్యక్షులుగా సీహెచ్ నాగరాజు (కోనసీమ), కార్యదర్శిగా యువీ.సతీష్ (కాకినాడ), కోశాధికారిగా ఎం.నాగేశ్వరరావు (తూర్పుగోదావరిజిల్లా), సహ అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాస్ (కోనసీమ), ఉపాధ్యక్షులుగా శివకుమారి, దుర్గారావు, శివ, గౌడ్, ప్రచార కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా స్వామిదాస్‌నోవా, కృష్ణయ్య, సోమిరెడ్డి, ఆడిటర్‌గా గోపీనాధ్, కార్యవర్గ సభ్యులుగా భవనేశ్వరి, కృష్ణవేణి, వసంత, శాంతి కమల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా విశాఖ జిల్లా అధ్య క్షుడు త్రివిక్రమరావు, సహాయ ఎన్నికల అధికారిగా రాష్ట్ర కోశాధికారి సుభానీ వ్యవహరించారు.

పంటకు బీమా.. రైతుకు ధీమా

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పేరిట పంటలకు బీమా సౌకర్యం

కరువుతో పాటు.. విపత్తుల్లోనూ ఉపయోగం

నెలాఖరు వరకే గడువు



సామర్లకోట, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పేరిట రైతులు సాగుచేసిన పంటలకు బీమా సౌకర్యాన్ని కల్పిస్తోంది. మరో పది రోజుల్లో గడువు ముగియనుంది. రబీ సాగుకు సమాయత్తం అవుతున్న ప్రస్తుత తరుణంలో బీమా పథకం సద్వినియోగంపై వ్యవసా యాధికారులు మరింత చైతన్యం తీసుకురావాల్సి ఉంది. ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టం జరిగినపుడు రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. కేంద్ర ప్రభుత్వం 2016 నుంచి ఈ పథకాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పథకంలో లబ్ధి పొందేందుకు సీఎస్‌సీ సెంటర్లు, మీసేవ పోర్టల్‌లో ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు రైతులు సాగు చేసిన పంటలకు వాటాగా కొంత నగదును చెల్లించి బీమా నమోదు చేయించుకోవాలి.

బీమా పొందేదిలా..

ప్రకృతి వైరీత్యాల వల్ల చీడపీడలు, ఈదురు గాలుల కారణంగా పంటలు దెబ్బతిన్నప్పుడు ప్ర భుత్వం నిర్ణయించిన జిల్లా, మండల, గ్రామాల యూనిట్ ప్రాతిపదికన బీమా చేయించుకున్న రైతులకు నష్టపరిహారం పొందే అవకాశం ఉంటు ంది. బీమా కోసం ఎంపిక చేసిన పంటలకు బ్యాం కుల నుంచి రుణాలు పొందిన రైతులకు ఆయా బ్యాంకులు కూడా రైతులకు బీమాను నమోదు చేస్తున్నాయి. రుణాలు తీసుకోని రైతులు, కౌలు రైతులు ఫసల్‌బీమా చేయించుకోవాలంటే దర ఖాస్తు పూర్తిచేసి సంబంధిత పత్రాల ద్వారా సీఈసీలలో బీమా చేయించుకోవాలి.

ఎకరానికి బీమా వివరాలు

పంట	రైతువాటా	ప్రీమియం(రూ.)	బీమా(రూ.)
వరి	0.40శాతం	215	43,000
మొక్కజొన్న	0.30శాతం	105	35,000
శనగలు	1.15శాతం	368	32,000

పథకంలో ప్రధాన అంశాలు

ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజనలో రబీ సీజన్‌లో సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ధర చెల్లించి బీమా చేయించుకోవాలి. ఇదే బీమా పథకంలో శనగలు, మినుములు, ఎండు మిర్చి, జొన్న పంటలకు కూడా వర్తింపజేసేలా ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే పంట సాగుచేసిన తర్వాత బీమా చేయించుకునేందుకు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదై ఉండాలి. అవసరమైన పత్రాలు జతపరుస్తూ ప్రభుత్వం అనుమతించిన మీ సేవ, సీఈ సీ కేంద్రాల ద్వారా ఈ పథకంలో ఐచ్ఛికంగా చేరవచ్చు.

పంట కోతల తర్వాత..

పంతకోతల తర్వాత పొలంలో ఆరబెట్టిన పంటలకు వర్షాలు, తుపాను, అకాల వర్షాల వల్ల పంటనష్టం జరిగినపుడు అధికారులు వేసిన అంచన మేరకు రైతులకు నష్టపరిహారం అందిస్తారు.

గడువు పెంచితే ప్రయోజనం...



2016లో ఈ పథకం వచ్చినా సరైన అవగాహన లేని కారణంగా ఇంకా చాలామంది రైతు లు బీమా చేయించుకోలేదు. ప్రస్తుతం అధికా రులు అవగాహన కల్పిస్తున్నా బీమా చేయిం చుకునేందుకు నెలాఖరు వరకే ఉన్నందున కేవలం పది రోజుల మాత్రమే వ్యవధి ఉన్నం దున మరింత అవగాహన అవసరం. రబీ వ్యవసాయపనులు ఇప్పుడిప్పుడే ప్రారంభమవు తున్నందున జనవరి నెల వరకూ గడువు పెంచితే రైతులకు మరింత ప్రయోజనంగా ఉంటుంది.

బీవీ.సత్యనారాయణ, వరి రైతు, సామర్లకోట

కిక్..వచ్చింది!

- పిఠాపురంలో ముగిసిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు
- ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న విశాఖ జిల్లా
- రెండో స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లా
- జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు పదిమంది ఎంపిక



రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ



ఫైనల్స్‌లో తలపడుతున్న క్రీడాకారులు

పిఠాపురం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల పాటు జరిగిన 8వ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు శుక్రవారం సాయంత్రంతో ముగిశాయి. వివిధ జిల్లాల నుంచి 150మందికి పైగా బాక్సర్లు పాల్గొన్నారు. బాక్సర్ల బరువు ఆధారంగా వారిని పది కేటగిరీలుగా విభజించి పోటీలు నిర్వహించారు. ప్రతి విభాగంలో ఒకరికి గోల్డ్ మెడల్, మరొకరి సిల్వర్ మెడల్ అందించగా, ఇద్దరికి బ్రాంజ్ మెడల్స్ బహుకరించారు. శుక్రవారం జరిగిన ఫైనల్ పోటీలను తిలకించేందుకు విద్యార్థులు, ప్రజలు అధికంగా తరలివచ్చారు. ఈ పోటీలు చివరివరకూ ఉత్కంఠభరితంగా జరిగాయి. ఓవరాల్ చాంపియన్‌షిప్ విశాఖ జిల్లా బాక్సర్లు కైవసం చేసుకోగా, రెండో స్థానంలో శ్రీకాకుళం జిల్లా నిలిచింది. పది విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించిన పదిమంది బాక్సర్లను జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక చేశారు. వారు ఉత్తరప్రదేశ్‌లో జనవరి 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకూ జరిగే ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మణరావు ప్రకటించారు. పోటీల్లోని విజేతలకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాసకుమార్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత డాక్టర్ ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి బి.లక్ష్మణదేవ్, పి.లక్ష్మణరావు బహుమతులు, మెడల్స్ బహుకరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అల్లవరపు నగేష్, రాయుడు శ్రీనుబాబు, కేతవరపు కృష్ణ, పాఠశాల విద్యాకమిటీ వైస్‌చైర్మన్ సూర్యావతి, బల్ల నవీన్‌వంశీ, సాయిఅఖిల్, కె.చిన్నబ్బాయి, జె.ప్రసాదరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మెడల్స్ సాధించిన బాక్సర్లు వీరే

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల 47-50కిలోల విభాగంలో పి.పవన్(విశాఖ జిల్లా) గోల్డ్‌మెడల్ సాధించగా, వై.ప్రభుదాస్(తిరుపతి)కి సిల్వర్‌మెడల్, ఎస్.రాంబాబు(కడప), ఎమ్.జయంత్ సాయిస్వరూప్(మన్యం)లకు బ్రాంజ్‌మెడల్స్ లభించాయి. 50-55కిలోల విభాగంలో సీహెచ్.జన్నేశ్వరరావు(శ్రీకాకుళం), పి.ప్రసాద్(విశాఖ)లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్, బాలగణేష్‌రెడ్డి(కడప), సూర్య దేవేందర్(నంద్యాల)లకు బ్రాంజ్‌మెడల్స్.. 55-60 కిలోల విభాగంలో పి.అపల్రాజు(శ్రీకాకుళం), డి.సందీప్(విశాఖ)లకు గోల్డ్, సిల్వర్.. ఎస్‌కే బాజీ బాబా(ఎన్టీఆర్‌జిల్లా), పి.దిగ్విజయ్(కడప)లకు బ్రాంజ్‌మెడల్స్.. 60-65కిలోల విభాగంలో భాను ప్రకాష్(విశాఖ), పి.విశేశ్వరరావు(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్.. జయసాయితరుణ్(నెల్లూరు), ఎన్.సతీష్(పశ్చిమగోదావరి)లకు బ్రాంజ్ మెడల్స్ లభించాయి.

65-70కిలోల విభాగంలో ఎం.అంజనీకుమార్(విశాఖ), లోకేష్(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్.. పి.బాలాజీ(తిరుపతి), కె.చంద్రశేఖర్(విజయనగరం)లకు బ్రాంజ్‌మెడల్స్, 70-75కిలోల విభాగంలో ఎస్‌కే ముజీబ్ రహ్మాన్(విశాఖ), ఎస్.ఏసు(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్.. ఎన్.హరికృష్ణ, బి.కార్తీక్(అనంతపురం)లకు బ్రాంజ్.. 75-80కిలోల విభాగంలో ఎస్.సాయితేజ(విశాఖ), కె.శ్రీకాంత్(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్.. ఎం.సాగర్(నెల్లూరు), జి.పవన్‌కుమార్(ఎన్టీఆర్‌జిల్లా)లకు బ్రాంజ్.. 80-85కిలోల విభాగంలో వి.శ్రీధర్(పశ్చిమగోదావరి), ఎం.దినేష్‌రెడ్డి(అనంతపురం)లకు గోల్డ్, సిల్వర్.. బి.జగదీష్‌నాయుడు(కడప), కె.రామ్(కడప), 85-90కిలోల విభాగంలో ఎల్.సాయివెంకట్(పశ్చిమగోదావరి), డి.మనోజ్‌కుమార్(శ్రీకాకుళం)లకు గోల్డ్, సిల్వర్.. టి.జస్వంత్(ప్రకాశం), వి.అభిషేక్(విజయనగరం)లకు బ్రాంజ్ మెడల్స్ లభించగా, 90కిలోలు అంతకంటే అధిక బరువు కలిగిన వారి విభాగంలో ఆర్.హేమంత్‌కుమార్(శ్రీకాకుళం) గోల్డ్‌మెడల్ సాధించగా, వై.వినయ్(ఎన్టీఆర్) సిల్వర్‌మెడల్, బి.ద్రావిడ్(బాపట్ల జిల్లా), డి.వెంకటేశ్వరుడు(విజయనగరం)లు బ్రాంజ్ మెడల్స్ గెలుపొందారు.

పట్టపగలు నగల షాపులో చోరీకి యత్నం

విఫలయత్నం చేసిన ఇద్దరు యువకులు

వీరిలో ఒకరు సచివాలయ ఉద్యోగి

బాధితుల కేకలు..పట్టుకున్న స్థానికులు

దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత

అన్నవరంలో ఘటన



చోరీకి యత్నించిన ఇద్దరు యువకులను పట్టుకున్న స్థానికులు



గాయపడిన నగలు దుకాణ యాజమాని భార్య రాజేశ్వరి



దుకాణంలో పనిచేసే వ్యక్తికి గాయాలు

అన్నవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రెండురోజులు క్రితం కాకినాడ తనిష్క్ షోరూమ్‌లో పట్టపగలు బంగారం దొంగతనం సంఘటన మరువక ముందే శుక్రవారం అన్నవరంలో ఒక నగల దుకాణంలో దుకాణ యజమాని, అతని సతీమణి, మరో వ్యక్తిపై ఇద్దరు యువకులు పట్టపగలు సుత్తితో దాడి చేసి సుమారు రెండు కిలోల బంగారం తస్కరించేందుకు ప్రయత్నించడంతో వారి కేకలతో స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. చోరీకి యత్నించిన ఇద్దరు యువకుల్లో ఒకరు సచివాలయ ఉద్యోగి కావడం కొసమెరుపు. ఆ సమయంలో వారు గంజాయి మత్తులో ఉన్నట్టు స్థానికులు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే కాకినాడ జిల్లా అన్నవరం స్టేషన్‌రోడ్డులో జీవన్ జ్యూయలర్స్ నగలు దుకాణం ఉంది. శుక్రవారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తొండంగి మండలం కొత్తపల్లికి చెందిన మామిడి రాజు (22), ఉద్దగిరి అఖిల్ (24) నగల దుకాణంలో ఉన్న యజమాని లక్ష్మణరావు, ఆమె సతీమణి రాజేశ్వరి, షాపులో పనిచేసే మంగరాజుపై సుత్తితో దాడిచేసి సుమారు రెండుకిలోల నగలు దోచుకెళ్లేందుకు ప్రయత్నం చేయగా వారు కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు చేరుకుని యువకులకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ముందుగా క్షతగాత్రులను తుని ఏరియా ఆసుపత్రికి తరలించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సీఐ సూరి అప్పారావు, అన్నవరం ఎస్ఐ హరిబాబుల తుని ఆసుపత్రికి వెళ్లి బాధితుల నుంచి వాంగ్మూలం తీసుకుని కేసు నమోదు చేశారు. నిందితుల్లో ఒకడైన ఉద్దగిరి అఖిల్ తొండంగి మండలం సీతారామపురం గ్రామ సచివాలయ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బెట్టింగ్ వ్యసనాలకు లోను కావడంతో వారు చోరీల బాటపట్టినట్టు స్థానికులు చెప్పారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

తెగిపడిన వ్యక్తి కాలు

ఎటపాక, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విజయవాడ-జగదల్‌పూర్ జాతీయ రహదారి మీద రాయనపేట మలుపు వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లికి చెందిన కె.సాయి ఈశ్వర్ భద్రాచలం పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో విధులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రాయనపేట వద్దకు రాగానే నెల్లిపాక వైపు నుంచి భద్రాచలం వైపు వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో సాయి ఈశ్వర్ కుడి కాలు భాగం తెగి రహదారిపై పడింది. తీవ్ర రక్తస్రావం కావడంతో క్షతగాత్రుడిని వెంటనే భద్రాచలంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొబ్బరిచెట్టు పై నుంచి జారి పడి

దింపు కార్మికుడి మృతి



వెంకట్రావు (ఫైల్)

ముమ్మిడివరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం చినకొత్తలంకలో దింపు కార్మికుడు కొబ్బరిచెట్టుపై నుంచి జారిపడి మృతి చెందాడు. చినకొత్తలంక గ్రామానికి చెందిన కముజు వెంకట్రావు (59) గురువారం అదే గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో దింపు తీస్తుండగా ప్రమాదవశాత్తూ చెట్టుపై నుంచి జారిపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వెంకట్రావును పొలం రైతు, స్థానికులు 108 అంబులెన్సులో అమలాపురం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ జీజీహెచ్‌కు తరలించడంతో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడికి భార్య విజయలక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. దింపు కార్మికుడిగా జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి వెంకట్రావు సంపాదనే ఆధారం. అందరితో కలిసి మెలసి ఉండే వెంకట్రావు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

గోదావరి ఏటిగట్టుపై

భారీ కొండచిలువ

ఆలమూరు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు వద్ద గోదావరి ఏటిగట్టుపై శుక్రవారం రాత్రి భారీ కొండచిలువ కనిపించింది. వాహనదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కొండచిలువ వెళ్లేంతవరకూ నిలిచి ఉండిపోయారు.



క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

'శ్రీప్రకాష్'లో ప్రారంభమైన అంతర్ జిల్లా, రాష్ట్ర ఛాంపియన్‌షిప్ టీటీ పోటీలు



టీటీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన నానాజీ, ప్రముఖులు

పెద్దాపురం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. కాకినాడ సురేష్‌నగర్‌లో ఉన్న శ్రీప్రకాష్ సినర్జీస్ పాఠశాలలో సీతా నరసింహ క్షేత్ర మల్టీపర్పస్‌హాల్లో నిర్వహించిన ఏపీ అంతర్ జిల్లా, రాష్ట్ర చాంపియన్‌షిప్ టీటీ పోటీలను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, నిత్య సాధనతోనే విజయం సాధించవచ్చన్నారు. టీఆర్ఈఏ ప్రెసిడెంట్ బీవీ కృష్ణారావు, కాకినాడ సీ పోర్టు ముఖ్య కార్యనిర్వాహణాధికారి మెర్ల మురళీధర్ మాట్లాడుతూ యువ ప్రతిభను పెంపొందించడంలో, క్రీడాకారుల మధ్య స్నేహ పూరిత వాతావరణాన్ని ఏర్పరచడంలో ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల డైరెక్టర్ సీహెచ్.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు కేవలం విద్య మాత్రమే కాకుండా క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు కృషిచేస్తున్నట్టు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ టీటీ క్రీడాకారుడు ముక్కామలను స్మరించుకుని ఐదు నిమిషాలు మౌనం పాటించారు. పోటీలకు 12 జిల్లాల నుంచి 230 మంది క్రీడాకారులు, 35 మంది రిఫరీలు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏపీ టీటీ అసోసియేషన్ కార్యదర్శి పి.విశ్వనాథ్, వి.భాస్కరరామ్, రావు చిన్నారావు పాల్గొన్నారు.



అమలాపురంలో శిక్షణకు హాజరైన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు



పి.గన్నవరంలో శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగలక్ష్మి

అభివృద్ధికి ప్రణాళికలే కీలకం

సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల అధికారుల శిక్షణ

అమలాపురం రూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల అభివృద్ధికి ముందస్తు ప్రణాళికలే కీలకమని ఎంపీడీవో ఉండ్రు బాబ్జీరాజు పేర్కొన్నారు. అమలాపురం మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఒకరోజు పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి పంచాయతీల్లో ఏవిధంగా అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించాలని, ప్రధాన్యతా క్రమాలను వివరిస్తూ టీవోటీలుగా వ్యవహరించిన ఈవోపీఆర్డీ బి.మంగాదేవి, నడిపూడి కార్యదర్శి బందా అనంతలక్ష్మిలు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నక్కా అరుణ కుమారి, చెల్లుబోయిన నాని, గంగుమళ్ల ఏసుబాబు, ఎంపీటీసీలు అడపా సత్తిబాబు, పనస బుజ్జి మోటూరి కనకదుర్గ, రేవు శ్రీను, మండ పరిషత్ ఉపాధ్యక్షుడు పొలమూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఎంపీపీ కోలా గంగాభవానీ, ఎంపీడీవో తాడి శ్రీవెంకటాచార్యులు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తాడి శ్రీవెంకటాచార్య అమాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి నిధులను సమీకరించుకోవడంతోపాటు ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుడుపూడి శివశంకరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పాము నాగమణి, మట్టపర్తి సురేష్, సర్పంచ్ గొలకోటి దొరబాబు, మండల సర్పంచ్‌ల మండలి అధ్యక్షుడు మట్టపర్తి సత్యనారాయణ, ఈవోపీఆర్డీ లక్ష్మీకల్యాణి, మండలపరిషత్ పరిపాలనాధికారి ఏఎన్ శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రాజోలు: గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులదే కీలక పాత్ర అని రాజోలు ఇన్‌చార్జి ఎంపీడీవో మామిడిశెట్టి వెంకట సత్యనారాయణ అన్నారు. రాజోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ, ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జీపీడీపీ, బీపీడీపీలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నక్కా రామారావు, గిడుగు బుజ్జి, అడబాల శ్రీనివాసరావు, కడలి సత్యనారాయణ, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీశ్వరి, మోకా ఉష, కడలి దుర్గాభవానీ, సోమిశెట్టి ధనలక్ష్మి, శిరిగినీడి వెంకటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై అవగాహన ఉండాలి

పి.గన్నవరం: స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గ్రామీణ ప్రాంతాలపై పూర్తి పట్టు సాధించాలని ఎంపీడీవో కేవీ ప్రసాద్ సూచించారు. పి.గన్నవరం మండలపరిషత్ సమావేశపు మందిరంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లకు జరిగిన శిక్షణా కార్యక్రమం(బిపిడిసి, జిపిడిపి)లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి అంశంపై పూర్తిస్థాయి అవగాహన ఉండాలని తద్వారా అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, వైస్ ఎంపీపీ చెల్లిబోయిన గంగాదేవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అంబాజీపేట: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పయనించాలని ఎంపీడీవో జీవీ సరోవర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, తదితర అంశాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సరోవరరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక, ఆర్థిక ప్రగతి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశించిన కార్యక్రమాలు, నిధులు అమలు చేయాలన్నారు. తొలుత గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలు వద్ద నివాళులర్పించారు. జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, వైస్‌ఎంపీపీ నేతల నాగరాజు,ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు శిక్షణ

అల్లవరం: గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బీఎస్ఎస్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు శిక్షణ అందించారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ కొనుకు గౌతమి, వైస్‌ఎంపీపీ వడ్డి గంగ, ఈవోపీఆర్డీ నాగేంద్ర, ఏవో లక్ష్మణరావు, ఎస్.రాజమోహన్‌లు పాల్గొన్నారు.

'గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి'

మామిడికుదురు, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వివిధ సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ కె.వనజాకుమారి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో లోఓల్టేజ్ సమస్య పరిష్కారానికి, పాత ట్రాన్స్‌ఫార్మర్ మార్చడానికి ప్రతిపాదనలు ఇవ్వాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులకు సూచించారు. సమావేశంలో సమస్యల గురించి మాట్లాడడం కాదని, సమస్యల పరిష్కారానికి సంబంధిత కార్యాలయాలకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పాశర్లపూడిలంకలో చెరువు ఆక్రమణలో ఉందని, దానిని సర్వే చేయించాలని స్థానిక సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు కోరారు. పాశర్లపూడిలంక, లూటుకుర్రు మధ్య నిర్మించిన హిమాన్షుశుక్లా వారధి వద్ద గుర్రపుడెక్క నిలిచిపోతుందని, దానిని తొలగించాలని జడ్పీటీసీ కసిరెడ్డి అంజిబాబు సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోని ఆయా సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలో రూ.11.50 కోట్లతో సీసీ రోడ్లు ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, సంక్రాంతిలోపు అన్ని రోడ్లు ఆధునికీకరణకు నోచుకుంటాయన్నారు. జడ్పీటీసీ కసిరెడ్డి అంజిబాబు, ఎంపీడీవో కుసుమ .వెంకటేశ్వరరావు, ఏవో కె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆదివీర్లమ్మ ఆలయానికి రూ.లక్ష విరాళం

అంతర్వేది, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలం గొందిలో ఆదివీర్లమ్మ, కనకదుర్గమ్మ, మావుళ్లమ్మ, పుంతలో ముసలమ్మ అమ్మవార్ల ఆలయ పునర్నిర్మాణాన్ని ఉండి గ్రామానికి చెందిన నల్లా విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ నల్లా సత్యకృష్ణకిరణ్‌ప్రసాద్ రూ.లక్ష విరాళంగా అందించారు.

ఎల్‌ఐసీ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

అమలాపురం టౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీ ఏవోఐ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం బ్రాంచి కార్యాలయంలో శుక్రవారం యూనియన్ అధ్యక్షుడు సానబోయిన వీరభద్రరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎల్ఐసీ యాజమాన్యం తీసుకువచ్చిన మార్పులవల్ల జరుగుతున్న నష్టాలను వివరించారు. ఏజెంట్లకు, పాలసీదారులకు న్యాయం జరిగేవిధంగా 2025 ఫిబ్రవరి 11న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్యదర్శి గుమ్మళ్లూరు వినాయకరావు పిలుపునిచ్చారు. ఎల్ఐసీ ఖాతాదారులు, ఏజెంట్ల సమస్యలను కేంద్ర, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం అందజేయనున్నట్టు తెలిపారు. కోశాధికారి దొమ్మేటి శివస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి అయినవిల్లి నాగేంద్రకుమార్, ఉపాధ్యక్షులు లక్కింశెట్టి వరలక్ష్మి, శీలం లంకేశ్వరుడు, కేతా వీరాస్వామి, మట్ట దుర్గాశ్రీనివాస్‌గౌడ్, కోరుమిల్లి మధు, మట్టపర్తి ఏసుదాసు పాల్గొన్నారు.

'విద్యుత్ వనరులను పొదుపుగా వాడుకోవాలి

జవహర్ నవోదయ విద్యార్థులకు అవగాహన

పి.గన్నవరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వనరుల ను పొదుపుగా వాడుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పెద్దాపురం జవహర్ నవోదయ విద్యార్థి పర్యావరణ కార్యకర్త అడబాల మహి సూచించారు. కె.ఏనుగుపల్లి గ్రామానికి చెందిన మహి పెద్దాపురంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ గత రెండురోజులుగా స్వగ్రామంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఎల్ఈడీ బల్బులను వాడాలని, స్టార్ రేటింగ్ ఉపకరణాలను ఉపయోగించాలని, సోలార్ ఎనర్జీని వాడాలని చెబుతూ పీఎం సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : ఎమ్మెల్యే దేవ

అంతర్వేది, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంతోనే భూ సమస్యలు పరిష్కారమవుతాయని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. సఖినేటిపల్లి మండలం గొంది గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునే వేదిక ఈ రెవెన్యూ సదస్సులన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, రాజోలు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పినిశెట్టి బుజ్జి, గెడ్డం మహలక్ష్మి ప్రసాద్, ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, సర్పంచ్, ఎంపీటీసీలు, కూటమి నాయకులు, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.



సఖినేటిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

అయినవిల్లి: రెవెన్యూ సదస్సులతో భూ వివాదాలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహశీల్దార్ సీహెచ్ నాగలక్ష్మిమ్మ అన్నారు. శుక్రవారం మడుపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. చిన్నజంగావారిపేటలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబాజీపేట: ప్రభుత్వం భూసమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు జె.వెంకటేశ్వరి సూచించారు. చిరతపూడి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కోట బేబీరాణి అధ్యక్షతన గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 10 అర్జీలు వచ్చినట్టు తహశీల్దారు తెలిపారు. 33 రోజుల్లో భూ సమస్యలను పరిష్కరించామన్నారు. అనంతరం శ్రీనివాసనగర్‌లో ఉన్న సమస్యలను పరిశీలించారు. వీఆర్వోలు,ఉద్యోగుల, సర్వేయర్లు పాల్గొన్నారు.

అల్లవరం: కొమరగిరిపట్నం, తుమ్మలపల్లి గ్రామాల్లో శుక్రవారం జరిగిన రెవెన్యూ గ్రామసభలలో 26ఫిర్యాదులు అందాయని తహశీల్దారు వీవీఎల్ నరసింహరావు అన్నారు. సర్పంచ్‌లు రాకాపు విజయలక్ష్మి, వడ్డి సుభాషిణి, ఆర్ఐ కో దూరి మన్యం, పంచాయతీ కార్యదర్శులు పెచ్చెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్, వీఆర్వోలు పాల్గొన్నారు.

రాజోలు: ప్రతీఒక్కరు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని డీఎల్పీవో పి.బొజ్జిరాజు అన్నారు. రాజోలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎస్ఎస్ఎస్ ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రెవెన్యూశాఖకు సంబంధించి పదకొండు దరఖాస్తులు, రేషన్ కార్డు కోసం 38, గృహ నిర్మాణం 19, పెన్షన్లు 51, ఇంటి స్థలాలు 28, ఇతర శాఖలకు సంబంధించి మూడు, మొత్తం 150 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవు జ్యోతి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఇస్మాయిల్, సెక్రటరీ రెహ్మాన్, ఎంపీటీసీ చెల్లింగి లక్ష్మీశ్వరి, అడబాల విజయ్, వీఆర్వోలు, వీఆర్ఏలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో నిరసన తెలుపుతున్న దళిత ప్రజాసంఘాలు, ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, యానాంలో ఆర్ఏ మునిస్వామికి వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

● దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

అమలాపురంటౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి రాజ్యాంగాన్ని అపవిత్రం చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను తక్షణం మంత్రి పదవి నుంచి బర్తరఫ్‌చేసి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిపారు. అమిత్‌షా డౌన్‌డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కులతత్వ, మతతత్వ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ విధానాలను తప్పుపట్టారు. దళిత ఐక్యవేదిక చైర్మన్, రిపబ్లికన్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డీబీ లోక్ మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం పట్ల బీజేపీ ప్రభుత్వం విషం కక్కుతూ అవమానిస్తుందని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. అమిత్‌షా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబూరావు, కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబులు హెచ్చరించారు. నిరసనలో నాయకులు రేవు తిరుపతిరావు, పెయ్యల శ్రీనివాసరావు, పొలమూరి మోహన్‌బాబు, సాపే బాలరవి, కుంచే చంటి, శెట్టిబత్తుల తులసీరావు, చీకురుమెల్లి కిరణ్‌కుమార్, గూటం సాయి, మాకే సిద్ధు, గోగి మూర్తి, గెద్దాడ బుద్ధరాజ్, పోతుల బుజ్జి, ఉబ్బన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో నిరసనలు

ముమ్మిడివరం: కేంద్ర మంత్రి అమిత్‌షాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ముమ్మిడివరంలో శుక్రవారం మాలమహానాడు జేఏసీ నిరసన వ్యక్తం చేసింది. పోలమ్మ చెరువు గట్టున అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్‌షా రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వారు ఖండించారు. అమిత్‌షా దిష్టిబొమ్మను వారు దహనం చేశారు. అంబేడ్కర్‌ను అవమానించడమంటే రాజ్యాంగాన్ని అవమాన పరచడమేనని, ప్రధాన మంత్రి వెంటనే స్పందించి అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. మాలమహానాడు జేఏసీ, మాల ఉద్యోగుల జేఏసీ నాయకులు కాశి జగపతిరావు, దేవరపల్లి ఏడుకొండలు, చీకురుమెల్లి శ్రీనివాసరావు, మెండి కృష్ణబాబు, జనిపల్లి సత్యనారాయణ, దాసరి వెంకటరమణ, కాశి జగ్జీవన్‌రామ్, దోనిపాటి ఆంజనేయులు, వడ్డి త్రిమూర్తులు, వడ్డి నాగేశ్వరరావు,బాలకృష్ణ, సిద్దార్థవర్మ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ న్యాయవాదుల నిరసన

పార్లమెంటులో హోంమంత్రి అమిత్‌షా అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంటు నిబంధనలకు వ్యతిరేకించడం రాజ్యాంగ ధిక్కరణగా భావించి సభాపతి వెంటనే ఆయనపై చర్యలకు సిఫార్సుచేసి సభా సభ్యత్వాన్ని రద్దుచేయాలని వారు డిమాండు చేశారు. కార్యక్రమంలో టీవీ చక్రవర్తి, కాశి సింహాద్రివర్మ, ముదే వెంకట్రావు, వెంకటేశ్వరరావు, అయినవిల్లి వలీబాబా, నరేష్‌లతో పాటు పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసన

అంబాజీపేట: భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖామంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసగా అంబాజీపేటలో మాలమహానాడు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బస్టాండ్‌వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమిత్‌షా చిత్రపటాలను దహనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జల్లి బాలరాజు, నాయకులు నెల్లి వెంకటరమణ, నాగాబత్తుల నరసింహమూర్తి, యల్లమిల్లి జయబాబు, కోట సత్తిబాబు, సత్యనారాయణ, నక్కా భాస్కర్, గోసంగి కుమారస్వామి పాల్గొన్నారు.

అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

యానాం: కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో ప్రసంగంలో భారత రాజ్యంగ నిర్మాత అంబేడ్కర్‌ను కించపరుస్తూ మాట్లాడిన తీరును ఖండిస్తూ యానాం నియోజకవర్గంపరిధిలో కాంగ్రెస్ నాయకులు నిరసన, శాంతియుత ర్యాలీని చేపట్టారు. స్థానిక బస్టాండ్‌లోగల అంబేడ్కర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం యానాం నియోజకవర్గంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి పరిపాలనాధికారి మునిస్వామికి వినతిపత్రం అందజేశారు. అర్ధాని దినేష్, మల్లాడి సత్తిబాబు, లంక వెంకన్నబాబు, దున్న చక్రవర్తి, చీకట్ల రామకృష్ణా, చిన్నా, బీరస్వామి, శ్రీధర్, గణేష్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ అన్యాయం

మలికిపురం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటు ఆవరణలో ఎంపీల మధ్య తోపులాటలో పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం పట్ల పీసీసీ సభ్యుడు రుద్రరాజు గోపాలకృష్ణంరాజు ఆవేదన వ్యక్తం చేశారు. లక్కవరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అధికార బీజేపీ పార్టీ ఎంపీలు కావాలని కాంగ్రెస్‌పార్టీ ఎంపీలను నెట్టివేశారని ఆరోపించారు.

23న మినీ జాబ్‌మేళా

అమలాపురం టౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పి.గన్నవరం లక్ష్మీ ఐటీఐ కళాశాలలో ఈనెల 23న మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డి.హరిశేషు తెలిపారు. మినీ జాబ్‌మేళాలో మూడు కంపెనీలకు సంబంధించి 62కుపైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, పీజీ చదివిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకావచ్చునన్నారు. ఆయా కంపెనీలను బట్టి రూ.10వేల నుంచి రూ.25వేల వరకు వేతనం అందిస్తారని, వివరాలకు రాజేంద్ర సెల్ 8247645389ను సంప్రదించాలన్నారు. సంబంధిత సర్టిఫికెట్లతో అభ్యర్థులు హాజరుకావాలన్నారు.

విచ్చలవిడిగా బెల్టు షాపులు..

కాట్రేనికోన, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని తీరప్రాంతాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అయితాబత్తుల పండుబాబు, ముమ్మిడివరం నియోజకవర్గ కన్వీనర్ పాలెపు ధర్మారావు ఆరోపించారు. రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించామన్నారు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై దృష్టి సారించాలి

అమలాపురంటౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై దృష్టి సారించాలని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పార్టీ సభ్యులు మున్సిపల్ కమిషనర్ కేవీఆర్ఆర్ రాజుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు అంతకంతకు పెరిగిపోతున్నాయని, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై కనీస తనిఖీలు చేయకపోవడంవల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని వివరించారు. నాయకులు కొనుకు వెంకటేశ్వరరావు, పితాని బేబీరావు, నరసింహరాజు, వానసెట్టి గణేష్, నగేష్ పాల్గొన్నారు.

23న అఖండ కాలభైరవ హోమం, పూర్ణాహుతి

అమలాపురం టౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కాలభైరావష్టమిని పురస్కరించుకుని అమలాపురం విద్యుత్‌నగర్‌లోని ఆదిశేషా నిలయంలో పూజా వారోత్సవాల్లో భాగంగా నాల్గోరోజు శుక్రవారం ఏకాదశ భైరవులకు భక్తులు విశేష హోమద్రవ్యాలతో ఆహుతులు సమర్పించారు. ఈనెల 23న అఖండ కాలభైరవ హోమం, మహాపూర్ణాహుతి జరుగుతుందని సలాది సాయిరామ్ తెలిపారు.

టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరం

ముమ్మిడివరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీ పరిధిలో 2019 నుంచి ఇప్పటి వరకు షార్ట్ ఫాల్‌లో ఉన్న బిల్డింగ్ ప్లాన్ దరఖాస్తులను డిస్పోజ్ చేసి పూర్తిచేసి పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వాల్సిందిగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని, లైసెన్సు ఇంజనీర్లను నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ ఆదేశించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం టౌన్‌ప్లానింగ్ విభాగంలో నిర్వహించిన టౌన్‌ప్లానింగ్ ఓపెన్ ఫోరంలో కమిషనర్ రవివర్మ పాల్గొని మాట్లాడారు. దరఖాస్తుదారులు అధికారులకు సహకరించి ఈ శుక్రవారం ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో పూర్తిస్థాయి అనుమతులు పొందేందుకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనధికార భవన నిర్మాణాలు చేపట్టినా, వ్యాపార షెడ్ల నిర్మాణాలు చేసినా వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యజమానులు శిక్షార్హులవుతారన్నారు. అనధికార నిర్మాణాలు తొలగిస్తామని పట్టణ ప్రజలకు తెలిపారు. టీపీవో బి.రాజేష్‌బాబు, ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ సెక్రటరీలు, లైసెన్స్ ఇంజనీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఇన్‌చార్జుల ఏలుబడిలో ఉప్పలగుప్తం మండలం

ఉప్పలగుప్తం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఎంపీడీవోతో సహ పంచాయతీల కార్యదర్శుల వరకు అంతా ఇన్‌చార్జుల పాలనలోనే మండలం నడుస్తోందని వైసీపీకి చెందిన జడ్పీటీసీ గెడ్డం సంపదరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఆర్జీఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక 2025-26 శిక్షణా కార్యక్రమం వేదికగా ఆయన ఇన్‌చార్జుల పాలనలో ఎదురవుతున్న సమస్యలపై మాట్లాడారు. సుదీర్ఘ కాలంగా మండల ప్రజాపరిషత్ ఇన్‌చార్జి ఎంపీడీవోలతోనే నెట్టుకొస్తోందన్నారు. చివరకు ఒక రెగ్యులర్ ఎంపీడీవో నియామకం జరిగినా తమ పార్టీ మండల నాయకుల వైఖరి కారణంగా ఆయన బదిలీపై వెళ్లారన్నారు. అనంతరం మండలానికి రావడానికి ఎవరూ సుముఖత వ్యక్తం చేయనందున ఇన్‌చార్జికి అప్పగించారన్నారు. ఇక పంచాయతీల్లో సైతం ఇన్‌చార్జి కార్యదర్శులు ఏ పంచాయతీపైనా పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో స్థానిక ప్రజాప్రతినిధుల వివరాలు కూడా తెలియని ఇన్‌చార్జులతో మండల పాలన జరుగుతోందని ఆయన అన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రాజ్‌కుమార్, పాలనాధికారి ఎంఎల్ఎన్ మూర్తి, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

5న విజయవాడలో హైందవ శంఖారావం

అమలాపురం టౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): జనవరి 5న విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే హైందవ శంఖారావం, హిందూ సమ్మేళనం సభను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర మహిళా ప్రముఖ్ సునీత పేర్కొన్నారు. కామనగరువులోని అబ్బిరెడ్డివారి కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టిన వినాయకుని ఆలయం వద్ద శుక్రవారం మహిళలతో సమావేశం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హైందవ శంఖారావానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. వినాయక ఆలయ నిర్మాణంలో ఎదురైన అవరోధాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో నగర్ ప్రముఖ్ శిరంగు నాయుడు, కట్టా సత్తిబాబు, కుడుపూడి వేణుగోపాల్, గుత్తుల సుగుణ, జి.సుభద్ర, ఊటుకూరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్లాడి ప్రజాసేవ ప్రస్థానానికి 35 ఏళ్లు

యానాం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ప్రజాసేవ ప్రస్థానంకు 35ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు యానాం మల్లాడి అభిమాన సంఘ నాయకులు తెలిపారు. ఈమేరకు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక యర్రా గార్డెన్స్‌లోని ఈవేడుకలను శనివారం సాయంత్రం 4గంటల నుంచి నిర్వహించనున్నారు. ఈనేథ్యంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహణ అనంతరం విందు కార్యక్రమం ఏర్పాటుచేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాలలో మల్లాడి అభిమానులు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అభిమాన సంఘ ప్రతినిధులు శేరు కృష్ణా, గిడ్ల చంద్రరావు, పెండెం సూర్యప్రకాష్, మల్లాడి శామ్యూల్ తెలిపారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

అమలాపురం టౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కిమ్స్ దంత వైద్య కళాశాలలో నాల్గవ గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కిమ్స్ చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు), మేనేజింగ్ డైరెక్టర్ కె.రవికిరణ్‌వర్మ, డాక్టర్ బీసీ రాయ్ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్‌హెచ్ బాలాజీ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. పట్టా పుచ్చుకోవడంతో వైద్య విద్యాభ్యాసం పూర్తయినట్టు కాదని డాక్టర్ బాలాజీ పేర్కొన్నారు. వైద్య విద్య జీవితకాల ప్రక్రియ అని సోదాహరణంగా వివరించారు. కిమ్స్ దంత వైద్య కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో పూర్తిస్థాయి సాంకేతిక పరికరాలను ఉంచడంతోపాటు అత్యుత్తమ శిక్షణ పద్ధతులను అవలంభిస్తున్నారని కొనియాడారు. దంత వైద్యంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలని చైతన్యరాజు సూచించారు. 2019 బ్యాచ్‌కు చెందిన 87 మంది బీడీఎస్ విద్యార్థులు, ఏడుగురు ఎండీఎస్ విద్యార్థులు తమ శిక్షణ పూర్తి చేసుకుని దంత వైద్యులుగా పట్టభద్రులు అయ్యారన్నారు. ముఖ్యఅతిథుల చేతులమీదుగా వారికి డిగ్రీ పట్టాలు అందించారు. ఆ బ్యాచ్‌కు చెందిన డాక్టర్ కర్జాయం కోటేశ్వరి అత్యధిక మార్కులు సాధించగా కిమ్స్ చైర్మన్ చైతన్యరాజు బంగారు పతకంతోపాటు రూ.50వేలు నగదు బహుమతి చెక్కును అందజేశారు. నూతన పట్టభద్రులకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల తల్లిదండ్రులతో పాటు జేఎండీ శేష పవిత్ర, డైరెక్టర్ రాజశ్యామల పాల్గొన్నారు.



బంగారు పతకం సాధించిన కోటేశ్వరికి చెక్‌ను అందజేస్తున్న చైర్మన్ చైతన్యరాజు

సీసీ రహదారులకు శంకుస్థాపన

ఉప్పలగుప్తం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండల ప్రజాపరిషత్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు సర్పంచ్ కడిమి చిన్నవరాజు శంకుస్థాపన చేశారు. చిక్కం సత్తిరాజు కాలనీ, చీకట్లపాలెంలో నిర్మించే రోడ్లకు రూ.4లక్షలు మంజూరైనట్టు తెలిపారు. ఎంపీటీసీలు చిక్కం త్రినాధ, తాళ్ల లక్ష్మీనరసాయమ్మ, మోటూరి రవిశంకర్‌కుమార్, చిక్కం బాలసుబ్రహ్మణ్యం, తాళ్ల రవి, చిక్కం భీముడు, నాగులపల్లి పాపయ్యరాజు, గణపతి పాల్గొన్నారు.



పోలీసుస్టేషన్ పైకప్పును పరిశీలిస్తున్న ఎస్పీ కృష్ణారావు

ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్ తనిఖీ

ముమ్మిడివరం, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం సర్కిల్ పోలీసు ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు, వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన సూచించారు. క్రైమ్ రేటు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలకు పోలీసుస్టేషన్ పైకప్పు నుంచి నీరు లీకేజీ కాకుండా కొత్తగా వేసిన రూఫ్‌ను ఆయన పరిశీలించారు. స్టేషన్‌లో వసతులను అడిగి తెలుసుకుని సీఐ, ఎస్ఐ, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ముమ్మిడివరం సీఐ ఎ.మోహన్‌కుమార్, ఎస్ఐ డి.జ్వాలాసాగర్, సిబ్బందికి సూచనలిచ్చారు.

'సాగునీరు సక్రమంగా అందేలా కృషి'



అయినవిల్లి పంటబోదెలను బాగు చేస్తున్న దృశ్యం

అయినవిల్లి, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా కృషి చేస్తానని అయినవిల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు కాకర శ్రీనివాస్ (చిన్నశ్రీను) అన్నారు. గత వైసీపీ పాలనలో నీటిపారుదల వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. ప్రధాన పంట కాల్వలు, పంట కాల్వలు, బోదెలు, గుర్రపుడెక్కతో మూసుకుపోయిన సాగునీటి కష్టాలు పెరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటుందన్నారు. శుక్రవారం అయినవిల్లిలో పంటబోదెను జేసీబీతో బాగు చేయించారు. అడ్డాల రాంబాబు, కొత్త కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ డ్రైవర్లకు పదోన్నతి



ఆర్ఏ మునిస్వామిని సత్కరిస్తున్న డ్రైవర్లు

యానాం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): యానాం నియోజకవర్గంలోని వివిధశాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ డ్రైవర్లకు పదోన్నతి కల్పిస్తూ పుదుచ్చేరి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈనేపథ్యంలో యానాం పరిపాలనాధికారి కార్యాలయం గ్రేడు3 డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏలూరి శివప్రసాదరావును అదే శాఖలో గ్రేడ్-2 డ్రైవర్‌గా పదోన్నతి కల్పించారు. యానాం విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న బొక్కా వెంకటేశ్వరరావుకు అదే శాఖలో గ్రేడ్-2 డ్రైవర్‌గా పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన డ్రైవర్ ఏలూరి శివప్రసాదరావు యానాం పరిపాలనాధికారిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. పరిపాలనాశాఖ డ్రైవర్లు పెనుపోతు భైరవస్వామి(స్వామి), సమ్మెసత్యానారాయణ, విత్తనాల విశ్వేశ్వరరావు (విస్సు), హెడ్‌కానిస్టేబుల్ వాశిరెడ్డి వాసు పాల్గొన్నారు.

డివిజన్‌స్థాయి అధికారిగా శ్రీనివాసరావు

అమలాపురంటౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం డివిజన్‌స్థాయి అభివృద్ధి అధికారిణిగా పనిచేసిన ఎ.శాంతి గతనెల 30న పదవీ విరమణ చేశారు. దాంతో ఖాళీ అయిన ఆ పోస్టుకు సంబంధించిన బాధ్యతల నిర్వహణకుగాను కె.గంగవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న ఎన్.శ్రీనివాసరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించినట్టు కలెక్టర్ కార్యాలయ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

'పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలి'



అమలాపురం టౌన్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శుక్రవారం మంగళగిరిలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజును కలిసి కోరారు.

తాలూకా సీఐగా ప్రశాంత్‌కుమార్



అమలాపురం రూరల్, డిసెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అమలాపురం తాలూకా సీఐగా డి.ప్రశాంత్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు జిల్లా పోలీసు కార్యాలయంలో సీఐగా పనిచేస్తున్న ప్రశాంత్‌కుమార్‌ను తాలూకా సీఐగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఉన్నతాధికారులను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

అంబాజీపేట,డిసెంబరు20(ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హక్కులపై స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా సివిల్‌సప్లై అధికారి ఎ.ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు వినియోగదారుల హక్కులను పరిరక్షించుకోవాలన్నారు.మార్కెట్‌లో వస్తువులు కొనుగోలు చేసే సమయంలో సరుకు వివరాలను సరిచూసుకోవాలన్నారు. వినియోగదారుల హక్కులపై ర్యాలీ నిర్వహించారు.


వాడపల్లి ఆలయంలో గోదాదేవి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా గోదా ఆండాళ్ అమ్మవారి గ్రామోత్సవం

ఆత్రేయపురం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వేకువజామునే తీర్థపు బిందెతో గోదావరి జలాలు తీసుకువచ్చి స్నపనమూర్తులకు అభిషేకం జరిపారు. తిరుప్పావై వేదపారాయణం నిర్వహించి భక్తులను దర్శనాలకు అనుమతిచ్చారు. అనంతరం గోదా ఆండాళ్ అమ్మవారికి పూజలు జరిపి వేద మంత్రాలతో గ్రామోత్సవం జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపి అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.1,59,855 వచ్చినట్టు ఉప కమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధర రావు తెలిపారు.

అభివృద్ధి, ప్రణాళికలపై ప్రజా ప్రతినిధులకు శిక్షణ

రావులపాలెం, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.

ఎక్కడ చూసినా చెత్తకుప్పలే..?

• అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం • పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

మండపేట, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండపేట మండలం ఆర్తమూరు గ్రామానికి మూడు వైపులా వున్న ప్రధాన రోడ్లపై పేరుకుపోయిన చెత్తకుప్పలు గ్రామానికి వచ్చే వారికి స్వాగతం పలుకుతున్నాయి. మండపేట నుంచి ఆర్తమూరు తూములు కోళ్లఫారాల వద్ద నుంచి వచ్చే ప్రధాన దారిలో చెత్త పేరుకుపోయింది. తాపేశ్వరం, ఆర్తమూరు రోడ్డులో కాల్వ పక్కనే చెత్తను పడుస్తుండటంతో ఆ ప్రాంతం దుర్గంధ భరితంగా మారింది. ఆర్తమూరు- అనపర్తి రోడ్డులో తుల్యభాగ డ్రైన్‌ను మూసేస్తూ రోడ్డుపక్కనే చెత్తకుప్పలు పేరుకుపోయాయి. ఇక్కడ పలువురు ప్రతినిధులు ఉండే ఈ గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామంలో కంపోస్టు యార్డు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వల్ల రోడ్డు పక్కనే చెత్తకుప్పలు తిష్టవేస్తున్నాయని పలువురు ధ్వజ మెత్తుతున్నారు. ఆర్తమూరు గ్రామం లో చెత్త కుప్పలు తొలగించే చర్యలు తీసుకోవా లని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.


అనపర్తి ఆర్తమూరురోడ్డులో చెత్తకుప్పలు

రేపు మోడరన్ కాలేజీలో అడాప్షన్, స్కాలర్‌షిప్ టెస్టు

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మోడరన్ కళాశాలలో 22న అడాప్షన్, స్కాలర్‌షిప్ టెస్టు నిర్వహిస్తున్నట్టు మోడరన్ విద్యా సంస్థల అధినేతల ఎన్‌జీపీ రావు తెలిపారు. చదువుకోవాలన్న తపన, ఆసక్తి కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ కళాశాలలో ఉచితంగా సీట్లు, రూ.50 లక్షల స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు టెన్త్ చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత సీట్లు కోసం 22న జరిగే మోడరన్ అడాప్షన్, స్కాలర్‌షిప్ టెస్టుకు హాజరుకావాలన్నారు.




కె.గంగవరంలో శిక్షణ ఇస్తున్న ట్రైనర్. పక్క చిత్రంలో ఆలమూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

గ్రామాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులకు శిక్షణ

కె.గంగవరం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ అభివృద్ధి, ప్రణాళికల తయారీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. శుక్రవారం వెలుగు మండల కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి, ప్రణాళికల తయారీపై ఒక రోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీతో పాటు జడ్పీటీసీ ఓబిళినేని శ్రీవరలక్ష్మి, సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ సురేంద్రరెడ్డి, ఈవో పీఆర్‌డి గౌరీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ఒక రోజు శిక్షణ తరగతులు శుక్రవారం ఆలమూరులో జరిపారు. శిక్షణ తరగతులను ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు ప్రారంభించారు. గ్రామాల్లో పేదరికం నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం తదితర అంశాలపై ఎంపీడీవో ఎ.రాజు వివరించారు.



మండపేటలో ఎంపీటీసీలు, సర్పంచ్‌ల శిక్షణలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు. పక్క చిత్రంలో రాయవరంలో శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరమణ

గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరాపై దృష్టిపెట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.నాగేశ్వరరావు, మండల పరిషత్ ఏవో మోహర్‌ప్రకాష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రాయవరం: మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో శుక్రవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.కీర్తిస్పందన మాట్లాడుతూ పంచాయతీల్లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళికల తయారీలో సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నౌడు వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

మండపేట: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీల తోపాటు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. వైస్ ఎంపీపీలు, జి.వెంకటరమణ, పసుమర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన శిక్షణలో మం డల పంచాయతీ విస్తరణాధికారి దాసరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు అనిల్, అమర్‌నాథ్ తదితరులు శిక్షణపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పరిషత్ పరిపాలనాధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ కుండా అన్నపూర్ణ ప్రారంభించారు. పంచాయతీ అభివృద్ధి , ప్రణాళిక తదితర అంశాలపై ఎంపీడీవో వెంకటరామన్ శిక్షణ అందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు ఎంఎస్ఎంఈల ఏర్పాటుపై సదస్సు

మంత్రి సుభాష్

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు20 (ఆంధ్రజ్యోతి: అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ఏర్పాటుపై ఔత్సాహికులైన యువతీ, యువకులకు రామచంద్రపురం వీఎస్ఎం కళాశాలలో 22న అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు మంత్రి సుభాష్ తెలిపారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న సీఎం చంద్రబాబు ఆకాంక్ష మేరకు యువతీ, యువకులకు దీనిపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశామన్నారు. 1020 లాభసాటి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు అనుమతుల నుంచి బ్యాంకు రుణం పొందే వరకు 10 బృందాలు సహకరిస్తాయని తెలిపారు. ఈ సేవలన్నీ ఉచితంగా అందజేస్తారన్నారు. ఇప్పటికే 128 మంది వితంతువులు స్వయం ఉపాధి పొందేందుకు ముందుకురాగా దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. ఈ సదస్సును వినియోగించుకోవాలని కోరారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

ఇంధన పొదుపు సామాజిక బాధ్యతగా స్వీకరించాలి

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఇంధన పొదుపు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు అన్నారు. జాతీయ పొదుపు వారోత్సవాల ముగింపు సమావేశం ఈపీడీసీఎల్ డివిజన్ కార్యాలయంలో జరి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన పొదుపుతో దేశభవిష్యత్తు ముడిపడి ఉందన్నారు. వారోత్సవాలను పురస్కరించుకుని జరిపిన చిత్రలేఖన పోటీల విజేతలు డి.నాగ అభిజ్ఞ, జి.విష్ణుప్రియ, సీహెచ్ఎస్ఎ సందీప్, కార్తీక, హర్షరాఘవన్, అంజుశ్రీ, సుదీప, దుర్గా ప్రసాద్, దీవెనలకు ఆయన బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏఈలు మేడిశెట్టి వెంకటరమణ, ఎస్‌కె నజీర్‌ఖాన్, జేఏవో శ్రీనివాస్, మోడరన్, నారాయణ, ఎస్‌కేజీ జాతీయోన్నత పాఠశాల, ఎస్‌బిజీ మున్సిపల్ స్కూల్, వికాస్ స్కూల్, సెయింట్ ఏన్‌గ్లోరియా ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యానందరావు

శనేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి చర్యలు

కొత్తపేట, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మందపల్లి దేవస్థానం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. అధికారులు ప్రణాళికలు సిద్ధంచేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యేగా మొదటిసారి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సమీక్షలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యం కారణంగా ఆలయానికి రంగులు కూడా వేయలేదని విమర్శించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మరుగుదొడ్లు, డార్మిటరీ వంటి వసతులు కల్పిస్తామన్నారు. విద్యుత్ సౌకర్యం, పార్కింగ్, ఏటిగట్టు రోడ్డు పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం డీసీ అధికారి నల్లం సూర్యచక్రధరరావు, మాజీ ఛైర్మన్లు ధర్నాల రామకృష్ణ, ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోళ్లఫారమ్స్‌పై విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

ఆత్రేయపురం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం వద్దిపర్రులోని కోళ్లఫారమ్స్‌పై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈఈ మురళీ, ఏఈ భరత్ ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో వాటి యజమాని కొరుప్రోలు వెంకటేశ్వరరావుకు చెందిన కోళ్ల ఫారమ్స్‌లో విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్టు గుర్తించారు. దీనిపై రెండు రోజుల్లో నోటీసులు జారీ చేస్తామని వారు తెలిపారు.

గృహహింసకు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసన ర్యాలీ

రావులపాలెం, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారిత సెల్ కన్వీనర్ జి.సుమలత ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యార్థులకు గృహహింసకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం కోర్టు న్యాయవాది ఎస్.విమల పాల్గొని గృహహింస చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు జాతీయ రహదారిపై మానవహారం జరిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్.అరుణ్ కుమార్, అధ్యాపకులు పీపీఎన్ రెడ్డి, రాజేంద్ర, సిద్ధార్థ, వరప్రసాద్, జాయ్, సుధారాణి, దుర్గాదేవి పాల్గొన్నారు.


మానవహారం జరిపిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు


విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

రిలయన్స్ క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మండపేట, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి) ధీరూభాయ్ అంబాని, రిలయన్స్ సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీల్లో పట్టణంలోని గౌతమి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 10 ల్యాప్ ట్యాప్‌లు, ఆరుట్యాబ్‌లు గెలుచుకున్నారు. జిల్లాస్థాయిలో జరిపిన క్విజ్ పోటీల్లో వరుసగా 8 విడతల నుంచి విజయాలు పొందుతున్నారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయుడు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, సహచర ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగే క్విజ్ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థి నాగసాయి ప్రజ్ఞను ఎమ్మెల్యే వేగుళ్ల శుక్రవారం అభినందించారు. పాఠశాలకు మంచి పేరు తీసుకు వస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం సూర్యలత, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

రాయవరం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయవరం, వెదురుపాక సావరం గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు జరిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఐవీ శెట్టి పాల్గొని మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

కె.గంగవరం: రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ బండి మృత్యుంజయరావు అన్నారు. శుక్రవారం కూళ్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. తహశీల్దార్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో సదస్సుపై అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్రావు, కూళ్ల నీటి సంఘం ఉపాధ్యక్షుడు చిట్టూరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. శుక్రవారం మండలంలోని అంగర, పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కామేశ్వరరావు, ఆర్ఐ అర్జమ్మ తదితరులతో పలువురు రైతులు, అధికారులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయదేవత విగ్రహం వద్ద లాయర్ల నిరసన

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): కేంద్రహోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ పలువురు న్యాయవాదులు న్యాయదేవత విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీమోహన వెంకటరమణ, ఎస్సీ ఎస్టీ మోనటరింగ్ కమిటీ సభ్యుడు బొడ్డపాటి సురేష్‌కుమార్ తదితరులు మాట్లాడారు. కేంద్రమంతి పదవి నుంచి ఆయన్ను తొలగించాలని వక్తలు డిమాండు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పలివెల సత్యనారాయణ, న్యాయవాదులు ఇంత పూర్ణచంద్రసుకుమారన్, నేలపాటి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పదవి నుంచి తొలగించాలి: అంబేడ్కర్ పట్ల కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు నిరసిస్తూ శుక్రవారం మెయిన్ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి. సీపీఐ, పీడీఎస్‌యు, కేవీపీఎస్, రైతుకూలీ సంఘం నాయకులు మాట్లాడుతూ అమిత్‌షాను మంత్రిపదవి నుంచి తొలగించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకుడు నూకల బలరాం, సీపీఐ నాయకులు ప్రేమానందం, శారద, రైతుకూలీ సంఘం నాయకులు అంబటి కృష్ణ, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ లోపంపై విద్యార్థులకు అవగాహన

రావులపాలెం, డిసెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఈతకోట జడ్పీ పాఠశాలలో ఢిల్లీకి చెందిన గ్లోబల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అయోడిన్ లోపం వల్ల సంభవించే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఐజీడీ కోనసీమ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ మాట్లాడారు. ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి డాక్టర్ శ్రవణ్ అయోడిన్ లోపంపై అనర్థాలు విద్యార్థులకు వివరించారు.

గౌడనేతల హౌస్ అరెస్టు

కొత్తపేట, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఇటీవల రావులపాలెం మండలం కొమరాజులంకకు చెందిన గౌడ యువతి ప్రేమ పేరుతో మోసపోయానంటూ ప్రియుడు ఇంటి ముందు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గౌడ సంఘ నాయకులు ఆమెకు మద్దతుగా ఛలో కొమరాజులంక పిలుపు ఇవ్వడంతో ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు శుక్రవారం కొత్తపేటకు చెందిన గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దే ఆదినారాయణ, ఏనుగులమహల్‌కు చెందిన గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టా వీరబాబు గౌడ్‌ను, పలివెలకు చెందిన ఎంపీపీ మార్గాన గంగాధర్‌ను నోటీసు ఇచ్చి హౌస్ అరెస్టు చేసినట్టు ఎస్ఐ జి.సురేంద్ర తెలిపారు.

అవార్డు రావడంపై హర్షం

మండపేట, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి) అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణకు సాహితీ అవార్డు దక్కడంపై కోనసీమ జిల్లా అరసం జిల్లాశాఖ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ చల్లా రవికుమార్, అధ్యక్షుడు జి.స్వామి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగుబాషా సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన లక్ష్మీనారాయణ భవిష్యత్ తరాల యువతకు ఆదర్శమన్నారు. ఆయనకు అవార్డు రావటంపై అరసం సభ్యులు మాడా రాము, ఎన్.అబ్బులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

మండపేట, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): తాపేశ్వరం పీఎస్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 2001-2006 సంవత్సరాల మధ్య చదువుకున్న విద్యార్థులు ఇటీవల గెట్ టుగెదర్ జరిపారు. తాము చదువుకున్న పాఠశాలకు శుక్రవారం సౌండ్ సిస్టంను పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు.


బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

కొమరాజులంకలో పోలీస్ బందోబస్తు

రావులపాలెం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి కాపురానికి తీసుకు వెళ్లాలంటూ వై.ఝాన్సీ దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. రావులపాలెం మండలం కొమరాజులంకకు చెందిన ఝాన్సీ, గండ్రోతు హరికృష్ణ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అనంతరం అత్తంటికి వెళ్లగా అత్తమామలు తాళిని తెంపి పంపించేయడంతో బాధితురాలు న్యాయం చేయాలంటూ దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఇరువర్గాల పెద్దలు పోలీసుల సమక్షంలో చర్చలు జరిపారు. అవి విఫలం కావడంతో బాధితురాలు మరోమారు హరికృష్ణ ఇంటి ముందు బంధువులతో దీక్ష చేపట్టేందుకు సిద్ధమైంది. దీంతో టౌన్ సీఐ శేఖర్‌బాబు, రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐ చంటి సిబ్బందితో చేరుకున్నారు. పోలీసులు వారిని అక్కడ నుంచి పంపించివేసి బందోబస్తు నిర్వహించారు.


వాలీబాల్ పోటీల్లో విజయం సాధించిన వీఎస్ఎం జట్టు

వాలీబాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రామచంద్రపురం(ద్రాక్షారామ), డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల వాలీబాల్ పోటీల్లో వీఎస్ఎం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రథమస్థానం కైవసం చేసుకున్నారని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. బొమ్మూరు జీఎంఆర్‌లో నిర్వహించిన ఐపీఎస్‌జీఎం 2024 మీట్‌లో ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన 14 జట్లు పాల్గొనగా గురువారం వీఎస్ఎం జట్టు ఫైనల్ పోటీల్లో ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై విజయం సాధించారని తెలిపారు. విజయం సాధించిన క్రీడాకారులను కళాశాల వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రవీంద్ర, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఏవీవీ శ్రీనివాస్, పీడీ టి.సత్తిరాజు తదితరులు అభినందించారు.

కిక్ బాక్సింగ్ పోటీలకు విద్యార్థిని ఎంపిక


చాందినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ విద్యార్థిని చిర్రా చాందిని నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో అర్హత సాధించినందుకు వాడపాలెంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆమెను అభి నందించారు. రావులపాలానికి చెం దిన చాందిని ఈ నెల 17న రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించింది. త్వరలో పంజా బ్‌లో జరగబోయే నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. ఎంఆర్పీఎస్ నేత చిర్రా నాగరాజు కుమార్తె చాందినిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాసరావు, కాప నాగరాజు, యార్లగడ్డ మమ్ము, యార్లగడ్డ అగస్టీను, కొడమంచిలి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


కాలేరు గ్రామసభలో మాట్లాడుతున్న డీఆర్పీ కృష్ణమూర్తి

ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభలు

కపిలేశ్వరపురం, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభలు జరిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు డి.కావేరి, చుండ్రు మంగాయమ్మ, దాసి మీనాకుమారి, నాతి గవరయ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో ఎస్ఆర్పీ కనకారావు మాట్లాడారు. గ్రామంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలో సేకరించిన పనుల వివరాలను డీఆర్పీ కృష్ణమూర్తి వినిపించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉదయం జరిగే సామాజిక తనిఖీ ప్రజా వేదికలో నివేదిక వినిపిస్తామని ఏపీవో రవికిరణ్ తెలిపారు. కార్యక్రమాల్లో కార్యదర్శులు యు.సుప్రియ, పి.వెంకటేశులు, పి.సత్తిబాబు, కె.యశ్వంత్‌కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ జేఈ రంజిత్‌సింగ్, టీఏ లోవరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కె.క్రాంతికుమార్, గోపి, రాణిచాందిని, ఎం.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్‌కు సత్కారం

ద్రాక్షారామ, డిసెంబరు 20(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ పీహెచ్‌సీలో పనిచేస్తూ జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న ల్యాబ్ టెక్నీషియన్ పసుపులేటి మాణిక్యంను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంబటి భవానీ, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, సర్పంచ్‌లు సత్కరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి షెలట్‌రాజు, ఎంపీటీసి సభ్యులు పాల్గొన్నారు.